నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శనివారం | అక్టోబర్07, 2023 | www.navatelangana.com

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-పెద్దవూర



వ్యవసాయ రంగంలో రైతులు మేలైన యాజమాన్యపద్ధతులు పాటించాలని ప్రొఫెసర్ డాక్టర్ మధుబాబు సూచించారు. ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయకళాశాలకు చెందిన నాబార్డు తెలంగాణ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తి దారులశిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో ఉద్యాన, కూరగాయలు, ఆయిల్‌పామ్ పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలని, తదితర సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పరిశోధన అధికారి డాక్టర్ మంగల్దీప్, డాక్టర్ రవీందర్‌నాయక్, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, ఎంవీరెడ్డి, చైర్మెన్ సోమా కృష్ణమూర్తి, సోమ పవన్‌కుమార్, వేణు, జనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

గొల్ల కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గొర్ల పంపిణీకి బదులుగా నగదు బదిలీ ద్వారా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నగదును జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న జిల్లా కేంద్రంలోని సంవర్ధకశాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిని గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గొర్ల పంపిణీ కార్యక్రమం నల్లగొండ జిల్లాలో నత్తనడకన సాగుతున్నదని ఆరోపించారు. గొర్రెల యూనిట్ కోసం డీడీలు చెల్లించిన లబ్ధిదారులు నెలల తరబడి నుండి గొర్ల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి దాపరిచిందని అన్నారు. డీడీలు కట్టిన లబ్ధిదారులకు వెంటనే గొర్ల పంపిణీ చేయాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గొర్ల పంపిణీ పథకంకు బదులు నగదు బదిలీ రూపంలో లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

'ఉపాధి'లో వెలుగు చూసిన అక్రమాలు

- పనులు చేయకుండానే కూలీలకు డబ్బుల చెల్లింపు
- పలుచోట్ల మస్టర్లలో సంతకాల ఫోర్జరీ
- ముగిసిన ఉపాధి హామీ తనిఖీలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో అక్రమాలు వెలుగు చూశాయి. గత రెండు రోజులుగా 26 గ్రామ పంచాయతీలలో నాలుగేళ్ల నుంచి 20 కోట్ల పనులు చేపట్టారు. వాటికీ సంబంధించి తనిఖీల వివరాలను వేదికలో చదివి వినిపించారు. గ్రామాల్లో జరిగిన పనుల వివరాలను డీఆర్పీలు



వెల్లడించారు. చాలా గ్రామాల్లో పని చేయకుండానే కూలీలకు డబ్బులు అందినట్లు సామాజిక తనిఖీ బృందాలు తేల్చాయి. మట్టి కట్టలు, మళ్లింపు కాలువల పనులు ఆనవాళ్ల లేకుండా పోయాయని వెల్లడించారు. పలుచోట్ల మస్టర్లలో కూలీల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు తేలిందన్నారు. హరితహారం కింద నాటిన మొక్కలు, ప్రస్తుతం బతికి ఉన్న మొక్కల సంఖ్యలో భారీగా తేడాలున్నట్లు తనిఖీ బృందాలు వెల్లడించాయి. పనులు చేయకున్నా చేసినట్లు రికార్డులు సృష్టించి డబ్బులు తీసుకున్నారని ప్రజా వేదిక దృష్టికి తీసుకురావడంతో అధికారులు కంగుతిన్నారు. డబ్బులు రికవరీ చేయిస్తామని పీడీ ప్రకటించారు. ప్రతి పంచాయతీలో రెండు లక్షలకుపైగా ఉన్నట్లు వెళ్ళడయింది. మొత్తంగా 50 లక్షలకుపైగా జరిగినట్లు తేలింది. వీటికి సరైన ఆధారాలు లేవని వాటిని చూపించాలని అధికారులు తెలిపారు. లేనిపక్షంలో రికరీ చేయాలని ఆదేశించారు. ఎంపీపీ నీలిమ అధ్యక్షతన నిర్వహించిన ఈ తనిఖీలో ఏపీడీ ఉపేందర్‌రెడ్డి, నాగయ్య, ఎస్ఆర్పీ గంగరాజు, కార్యదర్శులు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 104 కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ముగింపు సందర్భంగా డీఎంహెచ్ఓ కొండలరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఈనెల 3 నుండి 6 వరకు నాలుగు రోజులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి అక్టోబర్ 7న చలో వైద్యా ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. 2008లో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా ఎంపికై సేవలందిస్తున్న వీరిని వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ట్రెజరీ ద్వారా నెలనెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరిగే వరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏడున చలో హైదరాబాద్ కార్యక్రమం తదుపరి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య 104 కాంట్రాక్టు ఉద్యోగులు శ్రావణ్ కుమార్, మజీద్ అలీ, శివ, చరణ్, స్వప్న, వెంకటయ్య, సునీత, కళ్యాణి, లావణ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మద్దతు...

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు 104 ఉద్యోగులకు బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్, మైనార్టీ సెల్ కన్వీనర్ చాంద్ పాషా, నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జ్ కొల్లోజు వినోద్చారి, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌చార్జి కోటా కాంతి కుమార్, 104 ఉద్యోగ సంఘాల నాయకులు, సెక్టార్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఉరితాడు లాంటి మోటార్ వాహన చట్టాన్ని సవరించాలి

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- సమస్యలు పరిష్కరించకుంటే ఎన్నికల్లో తగిన గుణపాఠం
- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రవాణా రంగ కార్మికుల మెడకు ఉరితాడుగా మారే 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని, వీరంతా స్వయం ఉపాధి మీద ఆధారపడి పని చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలు లేక వీరిలో చదువుకున్న యువకులే ఎక్కువ శాతం ఉన్నారు. వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు లేవు. ఆటో, గూడ్స్ డ్రైవర్ల పొట్ట కొట్టే పోర్టల్ యాప్, రాపిడో బైక్ యాప్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేట్ డ్రైవర్లకు జీవో నెంబర్ 25ని గెజిట్ చేసి అమలు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఓలా ఉబెర్‌లకు దీటుగా కేరళ రాష్ట్ర తరహాలో రాష్ట్ర ప్రభుత్వమే సవారి



యాప్ ఏర్పాటు చేయాలని కోరారు. స్వయం ఉపాధి మీద ఆధారపడి ,ఆటో క్యాబ్, గూడ్స్, వాహనాలు నడుపుతూ రోజు కష్టపడ్డ సొమ్ము విపరీతమైన పెనాల్టీలకు చార్జీలకే సరిపోతుందని కుటుంబాలు పోషించుకోలేని పరిస్థితిలో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టోల్ గేట్ చార్జీలు,పెట్రోల్ ,డీజిల్ గ్యాస్, ధరలు తగ్గించాలని ,గ్రీన్ టాక్సీ రద్దు చేయాలని, ఫిట్నెస్ ఇన్సూరెన్స్ చార్జీలు,పెనాల్టీలు తగ్గించాలని, ప్రమాద బీమా 10 లక్షలు పెంచాలని కార్మికులు కోరినచోట అడ్డా స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు భీమగాని గణేష్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు పీ. శశిధర్, సాయికుమార్, బీ. నరసింహ, కే.జానయ్య, బీ. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం పదవి ముఖ్యం కాదు... నియంత పాలనకు చెక్ పెట్టాలి

- వందల కోట్లు ఖర్చు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలవరు
- ఆ ముగ్గురికి దేవుడు నోరు ఇచ్చిండు... బుద్ధి ఇవ్వలే
- గ్యారంటీ పథకాలతో సీఎం కేసీఆర్ కు వణుకు
- నకిరేకల్ ర్యాలీలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

సీఎం పదవి ముఖ్యం కాదని, రాష్ట్రంలో నియంత పాలనకు పెట్టాలని భువనగిరి ఎంపీ, స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో వేముల వీరేశం చేరి ప్రథమంగా నకిరేకల్ నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు కోమటిరెడ్డి నుద్దేశించి సీఎం.. సీఎం.. అంటూ నినాదాలు చేశారు. అప్పుడు స్పందించిన కోమటిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి ఎవరైనా కావచ్చునీ, పదవి ముఖ్యం కాదని, రాష్ట్రంలో నియంత పాలనకు చెక్ పెట్టాలంటే ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సొమ్ముతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంత ప్రచారం చేసుకుంటున్నారని, ఈసారి వందల కోట్లు ఖర్చు చేసిన గెలిచే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను చూసి జనం నవ్వుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్నా కెసిఆర్ కనీసం మంత్రిని కూడా చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందని, చేసేదే చెప్తుందని పేర్కొన్నారు. గ్యారెంటీ పథకాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ కు వెన్నులో వణుకు పుట్టి చలి జ్వరం వచ్చిందన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులకు దేవుడు నోరు ఇచ్చిండే తప్ప బుద్ధి ఇవ్వలేదన్నారు. రెండు నెలలు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పార్టీని అధికారంలోకి



తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పాత క్యాడర్ కు అన్యాయం జరగకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీని బలోపేతం చేసిన పాత క్యాడర్ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం మాట్లాడుతూ తనతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ కూడా నియోజకవర్గంలో ప్రస్తుతం కొనసాగుతున్న పాత కమిటీల నాయకత్వంలోనే పనిచేస్తారని హామీ ఇచ్చారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి గౌరవం దక్కేలా చూస్తానని మాట రానివ్వనని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికల తర్వాత జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల కేటాయింపు కూడా ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలోనే నిర్ణయించి సీట్లను కేటాయిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాత క్యాడర్ ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా నిరభ్యంతరంగా పార్టీ పటిష్టత కోసం పనిచేయాలన్నారు. ఇకనుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో టీపీసీసీ ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, కేతపల్లి పిఎసిఎస్ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, నాయకులు పూజర్ల శంభ య్య, పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, వేదాసు శ్రీధర్, గాధగోని కొండయ్య, దాసరి వీరార్జున్, నకిరేకంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని నల్గొండ పట్టణం పద్మనగర్ లోని మిర్యాల కమలమ్మ వెంకటేశం మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్‌తో కలిసి శు



చండూరు

క్రవారం ప్రారంభించి చిన్నారులతో కలిసి సహపంక్తిలో కూర్చుని అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఎం.సైధిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగొని రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, ఆర్‌డీఓ రవి, స్థానిక కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : విద్యార్థుల సమగ్ర



మిర్యాలగూడ

వికాసాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం (సీఎం బ్రేక్ ఫాస్ట్) ప్రాథమిక పాఠశాల షాబునగర్ తాళ్లగడ్డలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి చెన్నయ్య, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బంటు రమేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి నాగేశ్వరరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని గార్లపాటి జ్యోతిలక్ష్మి, మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకొండ : మరో మానవీయ పథక మైన బడి పిల్లలకు సీఎం బ్రేక్ పాస్ట్‌ను శుక్రవారం శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. స్థానిక బాలికల ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఇస్తున్న దసరా బతుకమ్మ



దేవరకొండ

చీరలను పంపిణీ చేశారు. యువతి యువకులకు ప్రభుత్వం అందిస్తున్న స్పోర్ట్స్ కిట్స్‌ను, జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహా, ఎంపీపీలు మాధవరావు సునీత జనార్ధన్‌రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ నేనావత్ బాలునాయక్, డీఈఓ భిక్షపతి, ఎంఈఓ మాత్రునాయక్, కేసాని లింగారెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని బాలికల



నకిరేకల్

ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్, ఎంఈఓ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : విద్యార్థులలో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం కోసమే సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అల్పాహారం కార్యక్రమాన్ని చేపట్టారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బంగారుగడ్డ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేషం, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, జెడ్పీసీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీడీఓ యాకుబ్ నాయక్, ఎంఈఓ గురువారరావు, పంచాయతీరాజ్ డిఈ, ఎంపీటీసీ పల్లె వెంకన్న, గ్రామ సర్పంచ్ పల్లె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



హలియా

నవతెలంగాణ-హాలియా

మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని జీతాలతో పస్తులతో జీవనం కొనసాగిస్తున్నారని తక్షణమే వీరికి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా శుక్రవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. అనంతరం ఎంఈఓ బాలుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు పానుగంటి లక్ష్మమ్మ, అలివేలు, బందిలి మని, లలిత, శోభ, మట్టమ్మ, గౌసియా, యాదగిరి, వెంకన్న, వెంకటమ్మ సత్యమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 9వ రోజు సమ్మె రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం నల్లగొండ డిఈఓ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలగాని యాదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, కిన్నెర సైదమ్మ, దండ పుష్పలత, వేముల ఇందిర, బొజ్జ అలివేలు, రమణమ్మ, ఉమా, మహేశ్వరి, జానమ్మ, పద్మ, రూతు, వెంకటమ్మ, బిక్షమమ్మ, అనసూర్య, ప్రమీల, నాగమ్మ, రేణుక, అండాలు, ముత్తమ్మ



నల్లగొండ కలెక్టరేట్

మాణిక్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని సిబిటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు మండలం కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బంగారుగడ్డ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన అల్పాహార పథకానికి హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి ముత్తవాని,



చండూరు

మండల ఉపాధ్యక్షులుపల్లె కవిత, మండల కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, యాదమ్మ, మరియమ్మ, సీత యాదమ్మ, కమలమ్మ ఇరిగి యాదమ్మ కట్ల హిందూ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన శుక్రవారం 16 రోజులకు చేరుకుంది. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, ఆ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కరిమునిసా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయ్యద్ మధ్యాహ్న భోజనం పథకం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల విజయలక్ష్మి, నవ్య పద్మ దివ్య, కలమ్మ, భాగ్యమ్మ, సువార్త వెంకటమ్మ, మంగమ్మ, శ్వేత, అంజమ్మ, ధీరావత్ లింగా నాయక్, జిల్లా యాదగిరి, వలపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరు వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తిలో ఆశ వర్కర్ల పన్నెండవ రోజున సమ్మె సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో వెంకటరమణారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, నాయకురాలు మంత్రాల మంగమ్మ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు టీ. పార్వతమ్మ పులమ్మ, పుష్పలత, రవేల, సైదమ్మ, రేణుకా, నిర్మల, వెంకటమ్మ యాదమ్మ రాజేశ్వరి, దనమ్మ, స్వప్న, మల్లెశ్వరి, మల్లమ్మ, కవిత, జ్యోతి,నాగమ్మ, సునిత, శైలజ, అరుణ, గిరిజ,రమణ,పద్మ, విజయ, చంద్రకళ, రుద్రమ్మ వసంత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని రాస్తారోకో

నాంపల్లి : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి, ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాంపల్లి మండలంలో ఆశా వర్కర్ల పన్నెండవ రోజున సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. బస్సులు, ఆటోలు, కార్లు రోడ్డుపై పెద్ద ఎత్తున ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు వచ్చి వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి



నాంపల్లి

చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ల కవిత, ప్రధాన కార్యదర్శి మెగావత్ సునీత, జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, మమత, సునీత, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, అండాలు, సైదమ్మ అనిత, రాధిక, నాగమ్మ, భాగ్యమ్మ నీలిమ, రేణుక, సైదమ్మ, పద్మ, రజిత, అంజమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు 12వ రోజు కొనసాగుతున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జంపాల వసంత, కాలం సుజాత, జాజాల అనిత, మంజుల, పందుల పద్మ, సైదా బేగం, దుర్గమ్మ, కౌసల్య, బాలమణి, ఐత రాజు సునీత, వెంకటమ్మ, యాదమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆశా కార్యకర్తల సమ్మె 12 వ రోజు కొనసాగుతున్న సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు. నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిరసన కార్యక్రమానికి సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం నాయకులు సునీత, ఆదిలక్ష్మి, మంజుల, లక్ష్మి, రేణుక, లక్షుమమ్మ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఆశా వర్కర్ల సమస్యలను



కట్టంగూర్

పరిష్కరించాలని ఫిక్స్ వేతనం 18000 రూపాయలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం రోడ్డుపై రాస్తారాకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మురారి మోహన్, జాల రమేష్, సీఐటీయూ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చౌగోని ధనలక్ష్మి, రేణుక, నాయకురాలు పార్వతమ్మ రేణుక, శ్రీదేవి, భారతి ,సుజాత, సంధ్య, అనిత, శోభ పాల్గొన్నారు.

జిల్లా కోసం ఒంటి కాలిపై నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంను ప్రత్యేక నూతన జిల్లాగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, స్థానిక పట్టణంలో రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ నాయకులు, ప్రయాణికులు శుక్రవారం ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. జిల్లా జపం చేస్తూ ప్ల కార్డ్స్ ప్రదర్శించారు. జిల్లా సాధన ఉద్యమంలో భాగంగా ఇప్పటికైనా అన్నింట్లో ముందంజలో జిల్లాకు మించి అర్హత ఉన్న మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో నక్క నాగరాజు, రైల్వే ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు ఏ.కొండల్‌గౌడ్, ఆటో యూనియన్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండీ.ఖాదర్ బాబా, సత్యనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, సైదు, నిరంజన్, రామకృష్ణ, కుమారసింగ్, ఎల్లయ్య, శ్రీను, రాములు, వెంకటయ్య, శ్రీను, బుచ్చయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ల సత్తయ్యకు డాక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కవి, రచయిత, విమర్శకులు సాగర్ల సత్తయ్యకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సత్తయ్య ప్రొఫెసర్ వేలూరి శ్రీదేవి మార్గదర్శకత్వంలో దోరవేటి సమగ్ర సాహిత్యం - ఒక అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసం సమర్పించినందుకుగాను విశ్వవిద్యాలయం



డాక్టరేట్ ప్రదానం చేసింది. అనేక ప్రక్రియల్లో 40 కి పైగా గ్రంథాలు రాసిన దోరవేటి సాహిత్యంలోని మానవీయ విలువలను, సాంస్కృతిక విలువలను, దేశభక్తిని సామాజిక స్పృహను తన పరిశోధన ద్వారా సిద్ధాంత వ్యాసంలో ప్రతిపాదించారు. డాక్టరేట్ సాధించిన సాగర్ల సత్తయ్యను కవులు, రచయితలు డా. తండు కృష్ణ కౌండిన్య, పెరుమాళ్ళ ఆనంద్, మాదగాని శంకరయ్య, డాక్టర్ మండల స్వామి, డా. ఉప్పల పద్మ , శీలం భద్రయ్య,బండారు శంకర్ తదితరులు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
శనివారం | అక్టోబర్ 07. 2023 | www.navatelangana.com

అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి అధికార ప్రతినిధి కాలువ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఉన్న అదనపు సివిల్ జడ్జి కోర్టులో 8 వేల కేసులు పెండింగ్‌లో ఉండడంతో తీర్పులు చాలా ఆలస్యమవుతున్నాయని తెలిపారు.జీవో నెంబర్ 60 ద్వారా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేశామన్నారు.నూతన కోర్టు మంజూరు కావడం వల్ల ఇక్కడ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు

లక్ష్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యునిగా నియామకమైన తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రానికి చెందిన కందుకూరు లక్ష్మయ్యను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు దూపటి రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాకోబునాయక్, మధు, నాని తదితరులు ఘనంగా సత్కరించారు.





కుమ్మరి సంఘం భవనమా? బీఆర్ఎస్ భవనమా?

నవతెలంగాణ-నూతనకల్

జిల్లాకేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించింది కుమ్మరి సంఘం భవనమా?కుమ్మరి సంఘం భవనమా లేక బీఆర్ఎస్ పార్టీ భవనమా అని కుమ్మరి సంఘం జిల్లా నాయకుడు శనిగల రామచంద్రయ్య ప్రశ్నించారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.జిల్లాలో ఉన్న కుమ్మరి కులస్తులకు ఎవరికి తెలియపరచకుండా కొంతమందికి మాత్రమే సమాచారం అందించి సంఘం భవనాన్ని ప్రారంభించడం శోచనీయమన్నారు.ఆ భవనం బీఆర్ఎస్ కార్యకర్తల కోసమే నిర్మించినట్టుగా ఉందన్నారు.మొదటి నుండి కష్టపడి పనిచేసి కులసంఘాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధికి పాటుపడిన వారిని మర్చిపోవడం చాలా బాధాకరమని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి మండలకేంద్రంలో సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏనుగుతల సోమయ్య,దరిపెల్లి వీరన్న, కొలిచెల్మ లింగయ్య,మాజీ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య,గుడిపల్లి వెంకన్న,పరుశరాములు,ముత్తయ్య వెంకన్న, శ్రీను,యాదగిరి, సైదులు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని తాళ్ళసింగారం గ్రామానికి చెందిన మోహనంది జానకిరాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యేగాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేలు అందజేశారు.బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ జటంగి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు తాడూరి బుచ్చయ్య, పల్సర్ శ్రీహరి, మడ్డి మహేష్, నెల్లుట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్‌కు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లారీ,ఆటో,గూడ్స్,హైర్‌బస్ స్కూల్ బస్, ట్రాక్టర్ వంటి వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్,ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం)సూర్యాపేట జిల్లా కార్యదర్శి యం.రాంబాబు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శుక్రవారం ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా వ్యవస్థకు,కార్మికులకు కష్టం,నష్టం కలిగించే మోటారు వాహన చట్టం -2019ను సవరించాలని కోరారు.మండల,పట్టణ కేంద్రాలలో కార్మికులు కోరిన చోట అడ్డాలు ఏర్పాటు చేయాలని,పెరిగిన పెనాల్టీలను తగ్గించాలని, కార్మికులకు ప్రమాదబీమా సౌకర్యం రూ. 10లక్షలివ్వాలని కోరారు.అర్హులైన ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్‌కు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జూలకంటి కిషోర్‌కుమార్, పోకల సైదులు,జే.నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

నాడు భళా అన్నారు... నేడు బలి చేశారు..

నవతెలంగాణ-తిరుమలగిరి

నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తాను చేసిన సేవలను గుర్తించి నన్ను భళా అని మెచ్చుకున్నారు.. నేడు నన్ను గుర్తించకుండా పార్టీ నుండి వెలివేసి బలి చేశారని తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మెన్ మందుల సామెల్ ఆవేద వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా తిరిగి తాను గ్రామ కమిటీలు వేసి తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో బలోపేతం చేశానన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని గ్రామాల ప్రజలను అన్ని వర్గాల వారిని చైతన్యం చేసి ఉద్యమాలు చేయించడంలో తాను కీలకపాత్ర గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ సామెల్ భళా అని మెచ్చుకున్నారన్నారు.నేడు తన సేవలను గుర్తించకుండా బలి చేసి నాకు ఎలాంటి పదవులు ఇవ్వడం లేదన్నారు.అందుకే తాను ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరానన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల హైదరాబాద్, ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు ప్రకటించిన ఆరు సూత్రాల పథకాలు ప్రజల్లోకి చొచ్చుకుపోతున్నాయని తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గానికి నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు ఉన్నందున మాదిగ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చి గెలిపించాలని కోరారు. తాను కాంగ్రెస్ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకుర్తి రాజయ్య, ఎన్ ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బందెల రవి, ప్రేమ్ ప్రసాద్ పాల్గొన్నారు.



శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి బారి మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుగ్గ మాదారం గ్రామంలోని శ్రీ పంచ పట్టాభిరామ స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో హుజుర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ శానంపూడి సైదిరెడ్డి-రజిత దంపతుల ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల పరిధిలోని దొండపాడు గ్రామపంచాయతీ బుగ్గ మాదారం గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ర్యాలీగా కలిసి వచ్చారు. ఎవరికి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుద్దో వాళ్లను గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్ళీ మీ ముందుకు వచ్చాడు.. ఆశీర్వదించండి.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మొదటి ప్రచార కార్యక్రమం హుజూర్‌నగర్ నియోజకవర్గ లో మొదలైందన్నారు.ప్రజలు ఆలోచించాలి, చర్చ పెట్టాలి 70 సంవత్సరంల కాలంలో జరిగిన పని ఏమిటీ, తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి పనులు, వస్తున్న సంక్షేమ పథకాలు ఏమిటి అని, ఈ తొమ్మిది ఏండ్ల కాలంలో తేడా గమనించండి జరిగిన అభివృద్ధి చూసి ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఏడు ఏండ్లు నీళ్ల ఇవ్వనప్పుడు మాట్లాడని ఉత్తమ్ ఇప్పుడు మాటలు చెబుతున్నాడని ఆరోపించారు.అనంతరం చింతలపాలెం, ,దొండపాడు, బుగ్గమాదారం గ్రామం నుంచి కాంగ్రెస్‌కు చెందిన 60 మంది నాయకులు ,కార్యకర్తలు మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మెన్లు, వైస్‌చైర్మెన్లు,జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.



ఒకే కుటుంబంలో ముగ్గురికి దళితబంధు

- పొనుగోడులో రోడెక్కిన దళిత కుటుంబాలు
- పొనుగోడు, గరిడేపల్లిలో రాస్తారోకో చేపట్టిన దళితులు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని పొనుగోడు గ్రామంలో దళితబంధు లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ శుక్రవారం దళితకుటుంబాలు రాస్తారోకో చేశారు. గ్రామంలో ఎంపికైన జాబితాలో అర్హులైన వారికి కాకుండ



అనేక మంది అనర్హులకు పట్టం కట్టారని ఆరోపించారు. పొనుగోడులో ఒకే కుటుంబానికి చెందిన ముగుర్ని ఎంపిక చేయడమే అవకతవకలు, అవినీతి జరిగిందనడానికి నిదర్శనమన్నారు. గ్రామంలో 26మందికి దళితబంధు మంజూరయ్యిందని, గ్రామంలో అనేక మంది దళితులు కడు పేదరికంలో ఉన్నవారిని వదిలి ఒకే కుటుంబంలో ముగ్గురిని, మరొకరికి వైద్యశాఖలో ఉద్యోగం ఉన్న కుటుంబానికి, గతంలో ఎస్సీ కార్పో ద్వారా లబ్ధిపొందిన వారిని దళితబంధుకు ఎంపిక చేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితబంధుకోసం ఎంపిక చేసిన జాబితా విషయంలో గ్రామ సర్పంచ్, కార్యదర్శి మండల అధికారులు స్పందించి వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జాబితాలో అనర్హులను తొలగించి అర్హులైన పే దలకు పథకం మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం మండల కేంద్రమైన గరిడేపల్లికి చేరుకుని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కోదాడు.. : మిర్యాలగూడ రహదారిపై రాస్తారోకో చేశారు. ఎంపిడివో వనజ వచ్చి జాబిత ఇక్కడ తయారు చేసేదికాదని జిల్లా అధికారుల నుంచి వచ్చిన వాటిని అమలు చేయడమే మాబాధ్యతని తెలిపారు. జరిగిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో బహుజన సమాజ పార్టీ అధ్యక్షులు రాపోలు నవీన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, రామస్వామితో పాటు పొనుగోడు గ్రామానికి చెందిన దళితులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- బార్డర్ చెక్‌పోస్ట్‌లలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి
- కృష్ణపట్టె ప్రాంతంలో నిఘా పెంచాలి
- స్థానికంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు అరా తీయాలి
- ఎస్పీ రాజేంద్రప్రసాద్



నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.శుక్రవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం ఎస్పీ రాజేంద్రప్రసాద్ సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందితో ఎన్నికల సమాయత్తం సమావేశంలో మాట్లాడారు.ఎన్నికల నియమావళి అమలు చేయడంలో పోలీస్ శాఖ తీసుకోవాల్సిన వ్యూహాలు, ముందస్తు ప్రణాళిక గురించి చర్చించి సిబ్బందికి పలు అంశాలపై సూచనలు, సలహాలు చేశారు.రాష్ట్రంలో భారత ఎన్నికల బృందం పర్యటన సందర్భంగా ఎన్నికల నిర్వహణపై ప్రాచుర్యం సంతరించుకున్నదన్నారు.జిల్లాలో ఎన్నికల నియమావళి అమలు చేయడం ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిద్ధంగా ఉండాలని తెలిపారు.ముఖ్యంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలని మద్యం, గుడుంబా, గంజాయి, డబ్బుమార్పిడి, డబ్బు రవాణా, ఇతర విలువైన వస్తువుల రవాణా జరగకుండా చేయడం, ఎన్నికల్లో ప్రలోభాలకు, ఉచిత బహుమతులను నిరోధించాలని ఆదేశించారు. స్థానికంగా గ్రామాలలో పరిస్థితులను గమనిస్తూ ఉండా లన్నారు. దీనికిగాను పోలీస్ సిబ్బంది ప్రత్యేకమైన వ్యూహం, ముందస్తుప్రణాళికను అమలు చేయాలని సూచించారు.ముఖ్యంగా కృష్ణపట్టి ప్రాంతం మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, పాలకవీడు మండలాల నుండి నకిలీ మద్యం, గుడుంబా, నగదు, రవాణా జరగకుండా, ఇతరత్రా విలువైన వస్తువులు నిరోధించడం కోసం తనిఖీలను ముమ్మరం చేయాలని కోరినారు. ఇతర రాష్ట్రాల నుండి పెద్దమొత్తంలో డబ్బు, బంగారం మొదలగు అక్రమ రవాణా జరగకుండా సమాచారం సేకరించాలని, సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలని సూచించారు.అనంతరం కోదాడరూరల్ పరిధిలో గల రామాపురం ఎక్స్‌రోడ్డు వద్ద తెలంగాణ ఆంధ్రా రాష్ట్రాల సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలించి వాహనాల తనిఖీలను పరిశీలించారు.వాహనాల తనిఖీలు అప్రమత్తంగా చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, సీఐలు రాము, వీర రాఘవులు, రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.

వేతనాలు పెంచే దాకా సమ్మెను కొనసాగిస్తాం

నవతెలంగాణ-సూర్యాపేట

ఆశా వర్కర్ల సమస్యలలు, వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం స్థానిక పీఎస్ఆర్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు నిర్వహించిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం లో ఆశా వర్కర్లకు పని ఎక్కువ, జీతం తక్కువ అని తెలిపారు. సకల జనులు ఎంతో పోరాటం చేసి సాధించిన తెలంగాణలో సకల జనులు తిరిగి మళ్ళీ పోరాటంలోకి రావాలని కోరారు.జిల్లా కేంద్రంలో 7వ తేదీన నిరసన కార్యక్రమాలు ఉంటాయని,అందులో ప్రతికార్యకర్తా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి ,పుష్ప, ఉమా,మేరమ్మ, సైదమ్మ, అమల, సంధ్య, ఉపేంద్ర,సబితా, మున్నీ, సుమతి, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రాష్ట్రవ్యాప్తంగా ఆశాలు శుక్రవారం ప్రధాన రహదారులపై రాస్తారోకో



సూర్యాపేటలో..

నిర్వహించారు. స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రంలో సుమారు అరగంట పాటు ఆశాలు రాస్తారోకో నిర్వహించారు. కనీస వేతన చట్ట ప్రకారం ఆశాలకు ఫిక్స్ జీతాలు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ తో గత 12 రోజులుగా నిరంతరంగా సాగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా. రామ్మూర్తి,వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర నాయకులు కొదమగుండ్ల నగేష్ ,ఏఐటీయూసీ నాయకులు ధూళిపాల ధనుంజయనాయుడు, ముషం నర్సింహ, పాతూరు శ్రీనివాసరావు, చిలకరాజు శ్రీను, కోదాటిసైదులు, కాసాని వెంకన్న ఆశాలు జి. తులసి, కే.రాజ్యం, జి.మంజుల, స్వప్న,బి.లక్ష్మీ పి.జ్యోతి, ధనలక్ష్మీ పాల్గొన్నారు.

కోదాడరూరల్: ఆశా వర్కర్ల వేతనం పెరిగేదాకా సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు అన్నారు.పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం నుండి జాతీయ రహదారి మీదుగా రంగా థియేటర్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుశీల, వాణి, ముత్యాల రాణి, నాగమణి, లింగమ్మ, పద్మ, శైలజ, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలకేంద్రంలో ఆశావర్కర్ల సమ్మె కొనసాగింది.సమ్మెకు సీఐటీయూ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులుకడియాలఅప్పయ్య, మైనార్టీనాయకులు,ఎస్‌కెనబిసాహెబ్ పాల్గొన్నారు.

పాతఈద్గాలో అక్రమ కట్టడాలను నిలిపి వేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని సర్వే నెంబర్ 243 లో గల పాత ఈద్గాలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని సయ్యద్ అబ్బాస్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక పాత ఈద్గాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా తండ్రి అబ్దుల్ సత్తార్ పేరునా రెవెన్యూ రికార్డులలో పట్టా ఉన్నదని తెలిపారు.అందులో కొంత భాగం అమ్మకాలు జరుపగా మిగిలిన భాగంలో ఇప్పటికి తమ వంశ కటుంబసభ్యుల సమాధులు ప్రత్యక్షంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాలక్రమంగా ఖబరస్థాన్‌తో పాటు వున్న స్థలంలో ఆనాడు మత



పెద్దల సూచనల మేరకు ఈద్గా నిర్మాణం చేపట్టామన్నారు.అలాగే 20 ఏండ్లకింద అందులో మజీద్ నిర్మాణం కూడా చేపట్టామని తెలిపారు.మజీద్‌లో రోజుకు 5 పూటల నమాజులు, ప్రార్థనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఆ రోజుల్లో ప్రతి సంవత్సరం రంజాన్, బక్రీద్ పండుగల నమాజ్‌లు ప్రార్థనలు ఈద్గాలో జరిగేవన్నారు.ఇక్కడే తమ వంశస్థుల సమాధులు వద్ద వారిని స్మరించుకొని 'దువా' చేసేవారమని ఆయన గుర్తు చేశారు.తాము జీవనభృతి కోసం వృత్తి వ్యాపారాల రీత్యా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నామని తెలిపారు.కాగా ఇటీవల తమ అనుమతి లేకుండా స్థలంలో ఉన్న ఈద్గా, సమాధులను, మజీద్‌ను తొలగించి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిసి వాటిని ఆపడానికి ఇక్కడికి రావడం జరిగిందని వివరించారు. కావున తమ వంశ కుటుంబ సభ్యులకు సబంధించిన సమాదులను తొలగించకుండా అలాగే అందులో ప్రభుత్వం వారు ఎలాంటి కట్టడాలను నిర్మించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో తమ హక్కుల రక్షణ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తార్ కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకులు ఖాజా ఇస్సారర్ అహ్మద్ పాల్గొన్నారు.



అర్హులైన లబ్దిదారులకు దళితబంధు ఇప్పించండి సారు!

- ఎమ్మెల్యేను వేడుకున్న తొగర్రాయి గ్రామస్తులు

నవతెలంగాణ-కోదాడరూరల్

న్యాయమైన లబ్దిదారులకు దళితబంధు పథకం అమలు అయ్యే విధంగా చూడాలి సారూ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను మండల పరిధిలోని తొగర్రాయి గ్రామస్తులు కోరారు.శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు తొగర్రాయి గ్రామస్తులు పెద్దఎత్తున ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామంలో ధనికులకే దళితబంధు పథకం అమలు చేస్తున్నారని, గ్రామంలో అనేకమంది పేదవారు ఉన్నారని, వారికి కూడా దళితబంధు పథకం అమలయ్యే విధంగా చూడాలని వేడుకున్నారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రంథాలయాలు విజ్ఞానభాండాగారాలని విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు.శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయభవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.గత పాలకుల హయాంలో శిధిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.గ్రంథాలయాలకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు, మౌలిక వసతుల కల్పనతో వేలాది మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేరవుతూ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవల కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో 23 మంది యువతీ యువకులు సూర్యాపేట గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. యువతీ యువకులకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులతో, అత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.సెంట్రల్ ఏసీతో పాటు డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని కూడా నూతన లైబ్రరీలో అందుబాటులోకి తేనున్నట్టు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన చేసిన మంత్రి కి యువతీ యువకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి శాస్త్రి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అద్భుతమైన పథకం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం మరో అద్భుతమైన పథకం అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు ఈ పథకం పట్టణ ప్రాంత విద్యార్థులతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేని వధంగా రాష్ట్రంలో ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు.సమావేశానికి మాతంగి ప్రభాకర్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, సీడీపీఓ విజయలక్ష్మి, ఎంఈఓ సైదానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయవాణి,కౌన్సిలర్లు గుండా పనికుమారి, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, మొలకలపల్లి రాంబాబు, ఎరగాని గురువయ్య, అట్లూరి మంజుల,జేఎస్‌డీ సైదులు, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాలఅమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్ ,ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి,నలబోలు శ్రీనివాసరెడ్డి, సీఆర్పీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: విద్యార్థులకు అల్పాహారం అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని తరగతుల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యాచరణ చేపట్టారు. ఈ మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ లోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను తిరుమలగిరి మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీనివాస్, తహసీల్దార్ శ్యామల రమణారెడ్డి, ఎంఈఓ శాంతయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్,సంకెపల్లి నరోత్తమ్‌రెడ్డి, దూపటి రవీందర్, యాకుబ్‌నాయక్,కుదురుపాక రాములు, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలోని 12.13వ వార్డుల్లో డ్రయినేజీకాల్వ నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 వ ఫైనాన్స్ నిధుల నుండి సుమారు రూ.5 లక్షల వ్యయంతో డ్రయినేజీ పనులను చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుప్పుల రజిత జానకిరెడ్డి,కాసర్ల కల్పన శ్రీను, ఉపసర్పంచ్ లంజేపల్లి వెంకయ్య, బీఆర్ఎస్ నాయకులు ఎల్పీ. రామయ్య, కార్య దర్శి శ్వేత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



9న చలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయండి

● ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్



వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 9న హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సంజీవ శంకర్, ముద్దం భారతి, గడ్డం వెంకటేశ్, అంకం హరిబాబు, కట్ట సావిత్రి, అవనగంటి నర్సింహా, బొజ్జ బాలయ్య, ఎస్‌కె.మదార్, యాట ముత్యాలు, బాలరాజు, గంగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, వెంకటేశం, యాదగిరి, జగన్, రమ్య పాల్గొన్నారు.

9న పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి

● జీఎంపీఎస్ జిల్లా కమిటీ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాది మంది గొల్ల కురుమలు తరలి రావాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల నర్సింహ్మ మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం భువనగిరిలో పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. మద్దెపురం రాజు మాట్లాడుతూ జూన్ 9వ తేదీన రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు హడావిడి చేసి అందరికీ గొర్రెలిస్తామని నమ్మించి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 18,207 మందికి ఇవ్వాల్సి ఉండగా ఐదు నెలల్లో కేవలం 5183 మందికి మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. జిల్లాలో సుమారు 500 మంది గొల్ల కురమలు రూ.43,750 చొప్పున డీడీలు తీసి రూ.2,18,75,000 రూపాయలు ప్రభుత్వ ఖాతాలో జమ చేసి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఆయన వెంట జిల్లా దేవునూరి బాలయ్య, మల్లెబోయిన రాజలింగం ఉన్నారు.

సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ- వలిగొండ

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం అల్పాహార పథకం శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో మన ఊరు మన బడి పథకాన్ని కూడా అమలవుతుందని తెలిపారు దీనివల్ల విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి మార్కెట్ చైర్మన్ పైల రాజా వర్ధన్ రెడ్డి ఎంపీటీసీలు రమేష్ భాగ్యమ్మ యశోద సర్పంచ్ లలిత ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

బొమ్మలరామారం: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. సీఎం బ్రెక్ ఫాస్ట్ పథకాన్ని శుక్రవారంమండలంలోని మర్యాల హైస్కూల్లో వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందాల్సిన అవసరం ఉందని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.వారు అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి కలిసి అల్పాహారం తిన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్,ఎంపీపీలు చిమ్ములసుధీర్ రెడ్డి, సుశీల, యాదగిరి గుట్ట జెడ్పీ టీసీ తోటకూర అనురాధ, తహ సిల్దార్ శ్రీనివాసరావు , సింగిల్ విండో చైర్మన్ గూదె బాల్ నరసింహ,సర్పంచ్ దామోదర్ గౌడ్ ఎంపిటిసి అనిత ఈశ్వర్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైలారం రామకృష్ణ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, ఉప సర్పంచ్ లు అశోక్,భరత్, మండల పార్టీ అధ్యక్షా సెక్రెటరీ జనరల్ వెంకటేష్ గౌడ్ ,లక్ష్మారెడ్డి యాదవ సంఘం మండల అధ్యక్షులు కె. ఈశ్వర్ యాదవ్ నాయకులు గొడుగు చంద్రమౌళి కట్ట శ్రీకాంత్ గౌడ్ మల్లేష్ కుక్కదూ ఉపేందర్, రమేష్, సర్పంచ్ లుపూడూరి నవీన్ గౌడ్,మేడబోయిన గణేష్, హెచ్ఎం నిర్మల జ్యోతి, ఎంపిడివో సరిత, తదితరులు పాల్గొన్నారు.



పత్తికొనుగోళ్లు సాఫీగా జరగాలి

● క్వింటాకు మద్దతు ధర రూ.7020
● కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవ తెలంగాణ-భువనగిరి రూరల్



పత్తి కొనుగోళ్ల ప్రక్రియ పక్కా ప్రణాళికతో సాఫీగా జరిగేలా చూడాలని అధికారులను జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన మార్కెట్ కమిటీల కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు, కాటన్ పర్చేసింగ్ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 1 లక్షా 2 వేల 777 ఎకరాలలో పత్తి పంట వేయడం జరిగిందని, 5 లక్షల 13 వేల 888 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. కొనుగోళ్ల కోసం జిల్లాలోని భువనగిరి, మోత్కూర్, ఆలేరు, చౌటుప్పల్, వలిగొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలలో 14 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ.7020/- మద్దతు ధర ప్రకటించడం జరిగిందని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను రైతులు పొందేలా క్షేత్రస్థాయిలో రైతులను అవగాహన పరచాలని, రైతు ఆధార్ నెంబరు తన బ్యాంక్ ఖాతాను అనుసంధానం అయి ఉండాలని, బయో మెట్రిక్ విధానం ద్వారా జరిగే కొనుగోళ్లపై రైతులకు విశదీకరించాలన్నారు. కొనుగోళ్ల మిల్లుల వివరాలను రైతులకు తెలియచేయాలని సూచిస్తూ మార్కెటింగ్, వ్యవసాయ అధికారుల సమన్వయ సహకారంతో పత్తి కొనుగోళ్ల ప్రక్రియ కోసం ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ప్రణాళికతో సాఫీగా జరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి నీలిమ, మార్కెటింగ్ కమిటీ సెక్రటరీలు పద్మజ, అంజిత్ రావు, ఎల్లయ్య, ఉమామహేశ్వర్, వహీద్, జిల్లా ఫైర్ ఆఫీసు ఫైర్మెన్ బాబు, లీగల్ మెట్రాలజీ, పోలీసు, ట్రాన్స్కో అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో వినతిని తహసీల్దార్‌కు అందజేసి మాట్లాడారు. ఈ సంవత్సరం జూలై లో అనేక పోరాటం నిర్వహించిన సందర్భంలో విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి పెంచిన వేతనము ఆగస్టు నెలలో మీకు అందుతుంద జేస్తామని రెండు నెలలు అవుతుందన్నా డబ్బులు పడలేదన్నారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య,మధ్యాహ్న భోజన పథకం మండల అధ్యక్షురాలు చింతగింది చంద్రమ్మ, ఎర్రోళ్ల అమృత,వలిగొండ సుగుణమ్మ,ఎండి ఉస్మాన్,కట్టెల పద్మ,,నక్క ఎల్లమ్మ,నక్కల వనజాత,చుక్క రాజేశ్వరి, రొమ్ముల రాములమ్మ, గౌతమి,మంజుల,ఏనుగుల మల్లమ్మ,కొర్ర జాకి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి తలసాని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రాష్ట్ర పశువర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ వర్గాల చేయూతకు ముదిరాజుల, యాదవుల సంక్షేమ అభివృద్ధికి తలసాని పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరాల వెంకటస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, మండల కోఆర్డినేటర్ భీమగోని నరేష్ యాదవ్, ముంత సతీష్ యాదవ్, కాసాని వెంకటేష్ యాదవ్, కడారి ప్రవీణ్ యాదవ్, మాకోలు భాను యాదవ్, మండల యూత్ అధ్యక్షులు రాసాల లింగస్వామి యాదవ్, రాసాల వెంకటేష్ యాదవ్, మండల యూత్ ఉపాధ్యక్షులు రాసాల కరుణాకర్ యాదవ్, కడారి నవీన్ యాదవ్, ఎరుసాని సాయి కుమార్ యాదవ్, సైదులు యాదవ్ లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ కార్యకర్తలకేనా ?

● అర్హులందరికీ గృహలక్ష్మి అమలు చేయాలంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-వలిగొండ



తెలంగాణలో సంక్షేమ పథకాలు అన్ని బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకే అమలు చేస్తున్నారనీ, అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలంటూ శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కనకాల కృష్ణయ్య మాట్లాడుతూ కెసిఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నాడన్నారు. గ్రామసభ ద్వారా ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా రాజకీయ జోక్యంతో సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని అసలైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు చేరడం లేదన్నారు. ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కులసంఘాల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వ నిధులతో మండల కేంద్రంలో నిర్మించనున్న మండల పద్మశాలి సంఘం, రెడ్డి సంక్షేమ సంఘం, గౌడ సంఘం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, పల్లె దావఖాన నూతన భవనంతో పాటూ పట్టణంలో నిర్మించనున్న పలు సీసీ రోడ్లకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, జిల్లా కార్యదర్శి కైరం కొండ నాగభూషణం, రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దేవిరెడ్డి సత్తిరెడ్డి, బందెల రాములు, బొడ్డు వెంకటేష్ శంకరయ్య, గౌడ సంఘం నాయకులు రంగాపురం వెంకటయ్య భావాండ్లపల్లి బాలరాజు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలపై కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిగ, 1.మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల 2500 , 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 2 రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు కవులు రైతులకు ఎకరానికి 15000 , వ్యవసాయ కూలీలకు 12000, వరి పంటకు 500 బోనాస్ 3. గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ ఉచిత విద్యుత్ 4. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు ఐదు లక్షలు, ఉద్యమకారులకు 250చ.గ. ఇంటి స్థలం, 5. యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, 6. చేయూత 4000 నెలవారి పింఛను 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకాల గురించి, కార్యకర్తలు ప్రచారంలో ప్రజలకు వివరించారు. జ్యోతిష్, బర్రె. నరేష్, బండపల్లి .మహేష్, వార్డు సభ్యులు ఆకుల ,కరుణ రాజు,యువజన నాయకులు , ఓర్సు, సాయి, నల్ల. మధు, ఓర్సు, కళ్యాణ్, రంపే శశి , బారిగే లక్ష్మణ్, అమృతం సాయి, తడకపల్లి గణేష్ పాల్గొన్నారు.

డీసీసీబీ డైరెక్టర్‌గా రాంచందర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి రామాజిపేట గ్రామానికి చెందిన మొగిలిపాక రాంచందర్ ని డీసీసీబీ డైరెక్టర్ గా నియమించి, నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంచందర్, గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మొగిలిపాక రమేష్, మండల బీఆర్‌ఎస్ సెక్రెటరీ జనరల్ ఆరే స్వామి గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా బీసీ సెల్ నాయకులు గడ్డం దేవేందర్, బీఆర్‌ఎస్ మండల నాయకులు మొగిలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ-చౌటుప్పల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ్తాయని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 6,7,9,10,14,15,16 వార్డుల్లోని యువతకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి పంపించిన క్రికెట్ కిట్లు, వాలీబాల్, ఇతర క్రీడాసామాగ్రిని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, తంగడపల్లి మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకరచారి, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, నాయకులు కొయ్యడ శేఖర్‌గౌడ్, సుర్కంటి నవీన్‌రెడ్డి, జంగారెడ్డి, బలరామ్‌రెడ్డి, పస్తం గంగరాములు, పోలోజు శ్రీనివాస్‌చారి, గంట్ల నరేంద్రసాగర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని అరవిందో జూనియర్ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని కళాశాలలో పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఎంపికైన కళాశాల పూర్వ విద్యార్థి చింతకింది శ్రీకాంత్, నలంద డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి చింతకాయల శివప్రసాద్‌లను శాలువాలు, మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్, ప్రిన్సిపాళ్లు పోల్ విష్ణుకుమార్, సిలివేరు దుర్గయ్య, డైరెక్టర్ వాలుకొండ శ్రీనివాస్, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు అంజయ్య, రాములు, నాగలక్ష్మి, లింగయ్య శీనప్ప, మహేశ్, కల్యాణి, మధు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని షాదీఖానాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరలను ఆడపడుచులకు ఆయన పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళలకు కల్యాణలక్ష్మి, గృహలక్ష్మి ఒంటరి మహిళలకు పింఛన్లు, అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరుతో ప్రవేశపెట్టారన్నారు. మహిళలు కేసీఆర్‌ను ఆదరించి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, నాయకులు ముషీర్, కరీమ్, ఆర్‌పీ శోభన, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణం లోని రెడ్డిగూడెం వెనకాల వీరారెడ్డి వ్యవసాయ క్షేత్రం సమీపంలో గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు విద్యుత్ హై టెన్షన్ 33కేవి మేయిన్ లైన్ స్తంభం నేలకు ఒరిగి అత్యంత ప్రమాదకరంగా ఉన్నదని, హై టెన్షన్, విద్యుత్ స్తంభము నేలకు ఒరిగి రెండు నెలలు కావస్తున్న స్తంభాన్ని విద్యుత్ తీగలను సరి చేయకపోవడం, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని శుక్రవారం నవ తెలంగాణలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్తు ఎడీ.సూర్యనాయక్ ఆదేశాలతో విద్యుత్ ఏయి, వెంకటేశ్ అధ్వర్యంలో ఘటన స్థలాన్ని సందర్శించారు. నూతన స్తంభం వేసి లైనును పునరుద్దరిస్తామని హామీ ఇచ్చినట్టు రైతులు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి వీడాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో నిరంకుశ వైఖరి వీడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో భాగంగా భువనగిరి తహసిల్దార్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని, తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రెండు వారాల పైగా సమ్మె చేస్తున్నా, పట్టించుకోకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని కరోనా సమయంలో ప్రాణాలకు భయపడకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దాంట్లో రాష్ట్ర ప్రభుత్వం వారితో పని చేయించుకున్నదని ప్రభుత్వం వెంటనే ఆశలకు ఫిక్షుడు వేతన0 నిర్ణయించాలని రిటైర్మెంట్ బిట్స్ ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని బీమా తదితరు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసినారు లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా కార్యదర్శి కసగుని లలిత, పల్లెర్ల జ్యోతి మండలంలో ఉన్న ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-యాదగిరి గుట్ట



ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. శుక్రవారం ఆశా వర్కర్ల సమ్మె 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆశా వర్కర్లు యాదగిరిగుట్ట పట్టణంలో బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి మంగ నరసింహులు హాజరై మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వము నిర్వహించే అనేక ట్రైనింగ్లను పొంది రిజిస్టార్ రాయడం సర్వేలు చేయడము ఆన్లైన్ పనిచేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితరు అనేక జబ్బులను గుర్తిస్తున్నారని ఇలాంటి సేవలు చేస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వము నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కూడా ఆశా వర్కర్లు కీలకమైన భూమిక పోషించి సేవలు చేశారని ఆయన అన్నారు గతానికి ఇప్పటికీ ఆశా వర్కర్ల పని భారం విపరీతంగా పెరిగిందని అన్నారు ప్రభుత్వము ఆశావర్లకు అదనపు పనులను చేస్తున్నారని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషకాన్ని పెంచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి పెద్ద కందుకూరు ఆశా వర్కర్ల యూనియన్ మండల కమిటీ అధ్యక్షురాలు తంగడపల్లి అండాలు ఉపాధ్యక్షులు మంద మంజుల కార్యదర్శి బలం శోభ సహాయ కార్యదర్శి కోశాధికారి సుధ గాని సావిత్రి సాంస్కృతిక కార్యదర్శి దొంత మంజుల పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీసవేతనం చెల్లించాలి

● ధర్నా, బైక్ ర్యాలీలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-తుర్కపల్లి



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండలంలోని మిషన్ భగీరథ జిఎల్‌బిఆర్ పంప్ హౌస్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అక్కడే వంట- వార్పు చేపట్టారు. అనంతరం తుర్కపల్లి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తెలుగు తల్లి విగ్రహానికి మెమొరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులు ప్రజలందరికి నీరు అందిస్తూ వాళ్లు మాత్రం పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మిషన్ భగీరథ కాంట్రాక్టర్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్, ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు,సంపత్, కుమారస్వామి , ప్రసాద్ జిల్లా నాయకులు సిద్దయ్య ,సత్యనారాయణ ,శ్రీకాంత్,అశోక్, శ్రీను, బాబు ,రాజు,సురేష్, శ్రీశైలం జహంగీర్ బాబు భాస్కర్ నాయక్ చంద్రమౌళి, మహేష్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేర్ నియోజకవర్గ స్థాయి స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి గార్డెన్స్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. జిల్లాలోని 17 మండలాలకు, 6 మునిసిపాలిటీలకు 473 స్పోర్ట్స్ కిట్స్ వచ్చినాయని తెలిపారు. అందులో భాగంగా ఆలేర్ నియోజక వర్గం లోని 8 మండలములు ఆలేర్, ఆత్మకూర్, బొమ్మలరామారం, గుండాల, తుర్కపల్లి, మోటకొండూర్, రాజపేట్, యాదగిరిగుట్ట , 2 మున్సిపాలిటీలు ఆలేర్, యాదగిరిగుట్ట లకు ఇప్పటి వరకు పూర్తి చేసుకున్న (185) క్రీడా ప్రాంగణాలకు (24) రకాలయిన స్పోర్ట్స్ కిట్స్ అందజేసినట్టు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే క్రీడా కిట్స్ చాలా బాగున్నాయని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె.ధనంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమములో శ్రీ జి.వీర రెడ్డి, అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) , జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బిక్కునాయక్, ప్రాజెక్టు డైరెక్టర్, డిఆర్డీఏ, నాగిరెడ్డి , ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జెడ్‌పి, కృష్ణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్స్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె.ధనంజనేయులు, ఎంపీడీవోలు , తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్:

యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో శుక్రవారం, ఆలేర్ నియోజక వర్గం స్థాయి స్పోర్ట్స్ కిట్స్ ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు.

అర్హులందరికీ దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు



నవతెలంగాణయాదగిరిగుట్ట రూరల్

అర్హులందరికీ దళిత బంధు గృహలక్ష్మి పథకాలు అందుతాయని, ఈ పథకాలు నిరంతర ప్రక్రియనే విడుదలవారీగా ప్రతి ఒక్కరికి అందుతాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామంలో శుక్రవారం, మహబూపేట నుండి భావండ్ల గూడెం వరకు సి ఆర్ ఆర్ ఫండ్స్, మూడు కోట్ల 60 లక్షలు అంచనా వ్యయంతో బీటి రోడ్డును గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మోడీ సర్కార్ మోటార్లకు మీటర్లు పెట్టించి రైతులను పీడించాలని చూస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు నిలిపివేయాలని చూస్తుందని, కెసిఆర్ మొండితనంతో ప్రస్తుతం రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని అన్నారు. సర్పంచ్ ఆరే స్వరూప మాట్లాడుతూ గ్రామం ఇంకొక 15 లక్షల అయితే పూర్తిగా అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కందాల రంగారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కందల అలివేలు, జడ్పిటిసి తోటకూర అనురాధ బీరయ్య, చోల్లేరు సర్పంచ్ బీరయ్య, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సోకం మల్లేష్, ఎంపిటిసి కోక్కలకొండ అరుణ, కాసుగు సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన :

యాదగిరిగుట్ట మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శుక్రవారం, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు, అంచనా 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం యాదయ్య, జడ్పిటిసి తోటకూర బీరయ్య, ఎంపిటిసి కోక్కలకొండ అరుణ, చోల్లెరు సర్పంచ్ బీరయ్య, ఉప సర్పంచ్ ఏలూరి రాజశేఖర్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట విశ్వేశ్వర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ నాయకులకే'

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు , గృహలక్ష్మి , బీసీ , మైనారిటీ బంధు లాంటి పథకాలు కేవలం బిఆర్ఎస్ నాయకులకే అమలవుతున్నాయని కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో చాలా అవకతకాలు జరిగాయన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ బీఫామ్ తనకు ఇచ్చినా, వేరే ఎవరికిచ్చినా వారి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , దొనకొండ వనిత,ఏలముల జంగయ్య యాదవ్, కుక్కదూగు సోమయ్య , కౌన్సిలర్ సలావుద్దీన్ , కోట పెద్ద స్వామి , చిక్కుల వెంకటేష్ , చిన్నం శ్రీనివాస్, శ్రీనివాస్, అవేస్ చిష్తి , మండల , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీ ఢీకొని మహిళ మృతి



నవతెలంగాణ- వలిగొండ రూరల్

లారీ ఢీకొట్టడంతో మహిళ మృతి చెందిన ఘటన మాందాపురం గ్రామ శివారులో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన అడ్డగుల్ల నాగలక్ష్మి (36) తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై వలిగొండ కు వెళుతుండగా లారీ ఢీకొట్టడంతో వాహనం పై నుండి కింద పడగా పైనుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఫిర్యాదుదారుడు ఇచ్చిన సమాచారం ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని వలిగొండ ఎస్సై ప్రభాకర్ తెలియజేశారు.

ఉచిత విద్యుత్‌పై స్పష్టమైన సమాధానం చెప్పాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

కాంగ్రెస్ బిజెపి పార్టీలు రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంపై స్పష్టమైన సమాధానం చెప్పాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు, బిఆర్ఎస్, రాష్ట్ర నాయకులు బొట్ల. పరమేశ్వర్ అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. తాము ఎన్నికల ప్రచారంలో కరెంట్ ప్రధానంగా ప్రస్తావిస్తామని, దీనిపై కాంగ్రెస్, బిజెపిలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా తెలంగాణలో ఇస్తున్న నిరంతర విద్యుత్ పై చర్చకు రావాలన్నారు. కరెంట్ గురించి మాట్లాడడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు ఉండాలని ధ్వజమెత్తారు. దేశంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. 2సార్లు కేసీఆర్‌ను ఆశీర్వదించి, ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని నడుపమని అవకాశం ఇచ్చారని తెలిపారు. ఎరువులు, విత్తనాల కోసం రైతుల పడిగాపులు లేవన్నారు.

మారుతున్న రాజకీయాలు

- ఎంపీగా పోటీకి జానారెడ్డి సై
- కుటుంబం నుంచి అసెంబ్లీ కి పోటీ
- ఖర్గేతో ముగిసిన జానా భేటి
- చర్చకు దారితీసిన కోమటిరెడ్డి సీఎం వ్యాఖ్యలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలు వేడి పుట్టిస్తున్నాయి. నేతలు అటు నుంచి ఇటు... ఇటు నుంచి అటు కండువాలు మారుస్తుండడంతో జనాలు అయోమయంలో పడ్డారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. పార్టీలు మారుతున్న పోటీ చేసే నాయకులు మాత్రం వారే కావడంతో ప్రజలు గందరగోళంలో ఏర్పడింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రకటన జరగగా హస్తం నుండి ఎవరి పోటీ చేస్తారనే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో జరిగే చర్చలు, భేటీలు, సమావేశాలు, చేరికలు జిల్లా రాజకీయా సమీకరణలు మారుతున్నాయి.

నల్గొండ ఎంపీగా పోటీకి జానారెడ్డి సై

ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గేతో మాజీ మంత్రి జానారెడ్డి ఢిల్లీలో శుక్రవారం బేటి అయ్యారు. సుదీర్ఘంగా జిల్లా, రాష్ట్ర రాజకీయాలు చర్చించారు. ఖర్గే సూచన మేరకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. కాగా తాను ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనని గతంలో నల్గొండ జరిగిన రేవంత్ రెడ్డి సభలో జానారెడ్డి స్పష్టం చేశారు. అందులో భాగంగానే టికెట్ కోసం దరఖాస్తు కూడా చేసుకోలేదు. జానారెడ్డి పోటీ చేయాలని రాష్ట్ర నాయకత్వం ఒత్తిడి తీసుకు వచ్చినప్పటికీ తాను అసెంబ్లీకి పోటీ చేసేది లేదని తేల్చి చెప్పినట్టు సమాచారం. శుక్రవారం ఏఐసీసీ అధినేత ఖర్గే తో భేటీ అనంతరం పార్లమెంటుకు పోటీ చేస్తానని ప్రకటించడం పట్ల చర్చాంశనీయంగా మారింది.

కుటుంబ సభ్యులు అసెంబ్లీకి పోటీ

ఖర్గేతో భేటి అనంతరం తన కుటుంబ సభ్యులు అసెంబ్లీకి పోటీ చేస్తారని ప్రకటించారు. దీంతో తన ఇద్దరు కుమారులు పోటీ చేస్తారా..లేక..ఒక్కరే పోటీ చేస్తారా అనేది సందిగ్ధం నెలకొంది. ఇప్పటికే నాగార్జునసాగర్,మిర్యాలగూడ నియోజకవర్గాల నుండి జానారెడ్డి కుమారులు జయ వీర్ రెడ్డి, రఘువీరారెడ్డి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఇద్దరిలో ఒకరు పోటీ చేస్తారా లేక ఇద్దరు పోటీ చేస్తారా అనేది తేలాల్సి ఉంది. నాగార్జునసాగర్ నుండి ఇద్దరు కుమారులు దరఖాస్తు చేసుకోగా నాగార్జునసాగర్ నుండి ఒకరు పోటీ చేయడం ఖాయమైంది. రెండవది మిర్యాలగూడ స్థానాన్ని కోరుకోగా ఇక్కడ తీవ్ర పోటీ నెలకొంది. కాగా జానారెడ్డి వ్యాఖ్యలు బట్టి చూస్తే నా కుటుంబ సభ్యులు అసెంబ్లీకి పోటీ చేస్తారు అని చెప్పడం వెనక రెండు సీట్లు ఖాయం అయ్యాయా లేక ఒకటే ఖాయమైందా అనే అనుమానాలు తావిస్తున్నాయి. అధికారంలోకి రావాలంటే ఐక్యవేధిక అవసరమని ఖర్గేకు తాను సూచించినట్టు చెప్పారు. దీంతో వామపక్షాలకు పొత్తు కుదిరితే మిర్యాలగూడను వామపక్షాలకు కేటాయిస్తారనే అనుమానాలకు బలం చేకూర్చుతున్నాయి.

హిట్ పుట్టిస్తున్న కోమటిరెడ్డి సీఎం వ్యాఖ్యలు

శుక్రవారం జరిగిన ఒక సభలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాబోతుందని తానైనా మరొకరైన సీఎం అయ్యే అవకాశం ఉందని చెప్పడం వెనుక బడా నేతల్లో గూబులు మొదలైంది. కాంగ్రెస్‌లో స్వేచ్చ ఎక్కువగా ఉందని ఎవరైనా ఎప్పుడైనా సీఎం కావచ్చు అని చెప్పారు. తాను కూడా ఏదో ఒక రోజు సీఎం అవుతారని చెప్పడంతో జిల్లాలో చర్చగా మారింది. అప్పుడే సీఎం విషయం తెరపైకి రావడంతో హస్తం నేతలు గుసగుసలాడుకుంటున్నారు.

కార్మికుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసిన జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన పెయింటింగ్ కార్మికుడు నవీన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న కార్మికుల కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు సహకారం అందిస్తానన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవడంతో పాటు ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డబ్బికర్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, డీ.రాజు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలి

- ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులు చదువులో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. జాతీయస్థాయి ఇండియన్ ఒలంపియాడ్ క్వాలిఫైయర్ ఇన్ మ్యాథమెటిక్స్ పరీక్షల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కే.అక్షర, ఇన్ గురువారెడ్డి, జీ.గౌతమ్‌తేజ, బీ.చైత్రాశ్రీ అర్హత సాధించి జాతీయస్థాయి పరీక్షలకు ఎంపికయ్యారు. వారిని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలో రాణిస్తే బంగారు భవిష్యత్తును నిర్ణయించుకోవచ్చు అన్నారు. మంచిగా చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఆ పాఠశాల డీజీఎం సుధాకర్, ఆర్ఐ కె.సుజిత జిల్లా అకాడమీ కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస చారి, ఐపిఎల్ ఇన్చార్జి ఏ .శ్రీనివాస్, డీల్ సోమయ్య మ్యాథమెటిక్స్ ఫ్యాకల్టీస్ మహేశ్వర రావు, బాలాజీ ఏవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం
11న దేశ వ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 11న గ్రామీణ ఉపాధి హామీ చట్టం కాపాడుకుందామనే నినాదంతో దేశవ్యాప్తంగా మండల కేంద్రాలలో జరుగుతున్న ఆందోళనలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు,మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి పనిని తీసివేయాలని అనేక చర్యలను చేపట్టింది దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 15 కోట్ల కుటుంబాలలోని జాబ్ కార్డుదారులకు నగదు రహిత చెల్లింపులు పేరుతో కూలీల బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు, ఉపాధి హామీ పని జాబ్‌కార్డులను యాప్ ద్వారా అనుసంధానం చేయాలని రాష్ట్రాలకు డైరెక్షన్ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న వేతనాలు చెల్లింపును ఆన్లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుందన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమేనని విమర్శించారు.బ్యాంక్ అకౌంటు లేని ఆదివాసి గిరిజన ప్రాంతాలు గ్రామీణ రిమోట్ ప్రాంతాలు లో ఉన్న పేదలు బ్యాంకులు అందుబాటులో లేకపోవడం వలన ఉపాధి జాబ్ కార్డు ఉన్నా కూడా పనికి దూరం అయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. కొత్తగా పేర్లను చేర్చడం లేదని, వికలాంగులు, వితంతువులు, ఎస్సీ, ఎస్టి తరగతులకు ప్రత్యేక పనులు పెట్టాలని చట్టం సూచించిన డైరెక్షన్ ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం విమర్శించారు.ఎస్సీ , ఎస్టీల బీడు భూముల లెవలింగు, కాలవల నిర్మాణం, చౌడు భూములకు ఒండ్రు మట్టి తోలకం, పచ్చికబయళ్ల పెంపకం వంటి పనులను చిన్న సన్న కారు రైతుల భూముల అభివృద్ధి పనులు పెట్టడానికి పాలకులు సిద్ధపడడం లేదన్నారుఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆఫీస్ బేరర్స్ పులుసు సత్యం, సోమపంగు జానయ్య, నారసాని వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, గుంజ వెంకటేశ్వర్లు, దోసపాటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



హెలిప్యాడ్, సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 10న కేటీఆర్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, సభ స్థలంను సంబంధిత అధికారులు, పోలీసులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరిశీలించారు. మిర్యాల గూడ నియోజక వర్గంలో కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసి అనంతరం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు మైదానంలో నిర్వహించే ప్రగతి నివేదన సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ నేపద్యంలో హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలాన్ని, వైకుంఠ దామాన్ని, ప్రగతి నివేదనసభ ప్రాంగణాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి, పట్టణ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కోసం మరోసారి నిరసన ప్రదర్శన చేయాలి

- రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మరోసారి నిరసన ప్రదర్శనకు పిలుపునివ్వాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్‌లు పిలుపునిచ్చారు. మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ జిల్లా సాదన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఆరో రోజుకు చేరుకుంది. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజారుద్దీన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడను జిల్లా చేసే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, బెజ్జం సాయి, కౌన్సిలర్ జానీ, అబ్దుల్లా, పొలగాని వెంకటేశ్వర్లు, పాల్గొనగా దీక్షలో యువజన విభాగం నాయకులు కిషన్ నాయక్, చంటి, అశోక్, జమీర్, సతీష్ నాయుడు, బాలాజీనాయక్, యూసుఫ్, సందీప్ నాయుడు కూర్చోగా జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, జయరాజు, కొల సైదులు, జ్వాల వెంకటేశ్వర్లు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పలు సంఘాల మద్దతు : మిర్యాలగూడను జిల్లా చేయాలని కోరుతూ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఆరో రోజుకు చేరగా దీక్షలకు పలు సంఘాలు మద్దతు తెలిపాయి. మద్దతు తెలిపిన వారిలో హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు, సీపీఐ నేతలు ధనుంజయ నాయుడు, చిలకరాజు, శ్రీను, అంబటి బిక్షం, క్లాత్ మార్చేంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీలా మోహన్ రావు, ప్రసాద్ రావు, ప్రసాద్ కిషన్ అశోక్ ఉన్నారు.

ఇండ్ల పట్టాలు పంపిణీ



నవతెలంగాణ-చింతపల్లి

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. జీఓ 58 కింద దేవరకొండ నియోజకవర్గం పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైనా ప్రతి పేదవారికి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, మేతరి అరుణ్, తహశీల్దార్ మొహమ్మద్ షంశుద్దిన్, డిప్యూటీ ఎమ్మార్వో హర్షద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ యాదయ్య అధికారులు పాల్గొన్నారు.

'అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే'

నవతెలంగాణ-చింతపల్లి

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చింతపల్లి మండలంలోని కృష్ణరా క్రిష్టరాంపల్లి లోబతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ, దివ్య వార్డ్ నెంబర్ అరుణ్, ప్రశాంతి, గ్రామ పెద్దలు ఎట కృష్ణయ్య, శ్రీను, కొండలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు ఇవ్వాలని గ్రామపంచాయతీ వద్ద ధర్నా

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని బొత్తలపాలెం గ్రామపంచాయతీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.గ్రామంలోని దళితులు తమ కుటుంబాలతో దళిత బంధు ఇవ్వాలని పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తమ గ్రామానికి వచ్చిన ఎనిమిది దళిత బంధు పథకాల్లో, కొన్నింటిని అనర్హులకు, భూమి, ఆర్థిక స్తోమత ఉన్న వాళ్లకు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్ బోగాల వీరారెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారి కన్నా అత్యంత పేదరికంలో ఉన్న తమకు ఇవ్వకుండా వివక్ష చూపటం సరికాదన్నారు. అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎంతసేపటికి రాకపోవడంతో పాలకీడు మండల పరిషత్ వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్‌రావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, వడ్డే సైదయ్య, వార్డు సభ్యులు అర్లపూడి వీరభద్రం, గోల్కొండ రవి, గోల్కొండ అంజి వారి ఆందోళనకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు కింద రూ.10లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని ఎంతో ఆర్భాటంగా ప్రకటించారని, కానీ నేడు దళితబంధు పథకం నిర్వీర్యం చేస్తూ ఒక్కో గ్రామంలో ఐదు ఆరు యూనిట్ మంజూరు చేయడం వల్ల, దళితవాడల్లో దళితుల మధ్య ఘర్షణల చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వచ్చిన 8 దళిత యూనిట్లను గ్రామసభ ద్వారా కాకుండా, కనీసం దళితులందర్ని పిలిచి వారిలో అర్హులుగా ఉన్న వారిని ఎంపిక చేయకుండా తమ ఇష్టానుసారంగా అధికార పార్టీ వారు ఎంపిక చేయటం పట్ల దళితులు నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పొలకట్ల సతీష్, ఇరుగు వెంకటేశ్వర్లు, అబ్బురం, మట్టయ్య, కాటయ్య, హైమావతి, జ్యోతిలతో పాటు పెద్ద ఎత్తున దళితులు పాల్గొన్నారు.



ధర్మారెడ్డిపల్లి కాల్వను పూర్తి చేసి నీరందించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ- రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామంలో దర్మారెడ్డిపల్లి కాల్వలో మట్టి, రాళ్ళు పేరుకుపోయి ఉన్నాయని వెంటనే కాల్వను సంపూర్ణంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో అసంపూర్ణంగా ఉన్న ధర్మారెడ్డి పల్లి కాలువను ఎంపీటీసీ బడుగు రమేష్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న నీటిపారుదల వనరు అయిన ధర్మారెడ్డి పల్లి కాలువ దశాబ్దాల తరబడి నత్తనడక సాగడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గోకారం చెరువు నుండి కాల్వలో వచ్చే నీరు సిరిపురం వద్ద కల్వర్టుల్లో రాళ్ళు ఇరుక్కుపోయి, మట్టి పేరుకు పోయి వచ్చే వర్షపు నీరు మళ్ళీ వెనక్కి పోతున్నాయన్నారు. 65 కోట్లు మంజూరు కాగా 30 కోట్లతో అడపాదపా జంగల్ కటింగ్ చేసి కాంట్రాక్టర్ డబ్బులు విడుదల చేయించుకున్నారు తప్ప నాణ్యమైన పని లేదనివిమర్శించారు. సిరిపురం వద్ద పేరుకు పోయిన మట్టి, రాళ్ళ మూలంగా చిట్యాల, నార్కట్ పల్లి మండలాలకు నీరు అందటం లేదన్నారు. కేవలం పది లక్షల రూపాయలు ఖర్చు పెడితే మిగతా రెండు మండలాలకు సాగునీరు అందించవచ్చన్నారు. ఐబి అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి వృథాగా పోయే నీటిని సద్వినియోగం చేసేలా వెంటనే చర్య తీసుకోవాలన్నారు. సర్నేనిగూడం, వెల్లంకి, కొమ్మాయిగూడం, రామన్నపేట గ్రామాల రైతులకు భూనష్టపరిహారం ఇప్పటికీ 30 శాతం అందించలేదన్నారు. సమస్య పరిష్కరించలేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బడుగు రమేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, అంబటి సురెందర్ రెడ్డి, కూనూరు గణేష్, నర్సింహ్మా, శేఖర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) AT NALGONDA
O.S.NO. 239 OF 2009

Between:
Beeram Shashirekha and others.
.... Petitioners
AND
Byreddy Bixam Reddy and others.
.... Plaintif

To
D16. Pogula Alivelu W/o Prathap Reddy, Aged: 53 years, Occ: Household, R/o H.No.5-11-289, Shanthi Nagar, Nalgonda town and District.
...Defendants.

Take notice that the Plaintiffs have filed the above suit for the declaration of title and perpetual injunction against you and others and the same is pending before the Hon'ble Court and the said case is posted to30-10-2023 for your appearance.

Hence, you are hereby directed to appear in persons or through an Advocate before the court on 30-10-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

(BY ORDER OF THE COURT)
NUKALA NARASIMHA REDDY,
NUKALA SANDHYA RANI,
Advocates, Nalgonda.
Place: Nalgonda
Date: 05-10-2023.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT NALGONDA
S.O.P.NO. 06 OF 2023

Between:
Nampalli Devakamma & 2 others
.... Petitioners
AND
The Tahsildar & another
.... Respondents

To
To whom so ever may concern
... Respondent No.2

Take notice that the above named Petitioners filed the above petition against the Respondents for issuance of "Succession certificate" and the above petition is pending before the Hon'ble Senior Civil Judge at Nalgonda for the appearance of Respondent No.2 on 11-10-2023.

Hence you are hereby directed to appear before the Hon'ble Senior Civil Judge at Nalgonda either in person or through Advocate on 11-10-2023 10-30 A.M., otherwise the matter will be decided against you in your absence.

(BY ORDER OF THE HON'BLE SENIOR CIVIL JUDGE)
K.N.KURAR
Advocate, Nalgonda.
Cell: 9912089442
Place: Nalgonda
Date: 05-10-2023.

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (DISTRICT JUDGE): AT NALGONDA:
I.A.No. 149 OF 2023
IN
O.P.No. 814 OF 2015

Between:
Vakiti Mounika and another.
.... Petitioners
AND
V.Chinna Somi Reddy (Since died) V.Srinivas Reddy and V.Ram Reddy.
.... Respondents

To
V.Ram Reddy S/o Late V.Chinna Somi Reddy,
R/o Muthyalammakunta Village,
Neredcherla Mandal,
Nalgonda District.
[LR of Driver-cum-Owner of Jeep bearing No.AP-12C-1629].

Take notice that the above named Petitioners filed the above case for grant of compensation against you and the said case is posted to 20-10-2023 for your appearance.

Therefore, you are hereby informed to be present on 20-10-2023 at 10-30 a.m., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

(BY ORDER OF THE COURT)
G. AMARENDAR REDDY,
Advocate, Nalgonda.
Cell: 9848015112
Place: Nalgonda
Date: 06-10-2023.

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (DISTRICT JUDGE): AT NALGONDA:
I.A.No. 149 OF 2023
IN
O.P.No. 815 OF 2015

Between:
Uppari Anjamma and another.
.... Petitioners
AND
V.Chinna Somi Reddy (Since died) V.Srinivas Reddy and V.Ram Reddy.
.... Respondents

To
V.Ram Reddy S/o Late V.Chinna Somi Reddy,
R/o Muthyalammakunta Village,
Neredcherla Mandal,
Nalgonda District.
[LR of Driver-cum-Owner of Jeep bearing No.AP-12C-1629].

Take notice that the above named Petitioners filed the above case for grant of compensation against you and the said case is posted to 20-10-2023 for your appearance.

Therefore, you are hereby informed to be present on 20-10-2023 at 10-30 a.m., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

(BY ORDER OF THE COURT)
G. AMARENDAR REDDY,
Advocate, Nalgonda.
Cell: 9848015112
Place: Nalgonda
Date: 06-10-2023.

కెమికల్ రియాక్టర్ పేలి యువకుడు మృతి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కెమికల్ రియక్టర్ పేలి యువకుడు మృతిచెందిన సంఘటన గురువారం రాత్రి చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ శివారులోని శ్రీ జయ ఫార్మా కంపెనీలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఆ కంపెనీలో ఆపరేటర్ గా పనిచేస్తున్న శివరాత్రి కృష్ణ (25) గురువారం రాత్రి 9:30 గంటలకు డ్యూటీ కి వెళ్లాడు, కెమికల్ రియాక్టర్ల సమస్య ఉత్పన్నప్పుడు కెమికల్ రియాక్టర్ తెరవగా ప్రమాదవశాత్తు అధిక మోతాదులో రసాయన వాయువులు వెలవడంతో అపస్మారస్మితిలోకి పడిపోయాడు. తోటి ఉద్యోగులు చూసి 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. అంబులెన్స్‌లో హైదరాబాద్ తరలించారు. కామినేట్ హాస్పిటల్‌లో డ్యూటీలో ఉన్న డాక్టర్లు చెక్ చేసి చూడగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడు వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామంగా తెలిసినది. మృతుడి భార్య శివరాత్రి సుష్మ స్వరాజ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని ముద్దాపురంలో వివిధ పార్టీలకు చెందిన సుమారుగా 30 మంది కార్యకర్తలు ఎంపీటీసీ సామ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పడమటి మమతా నరేందర్ రెడ్డి, పలుసం రమేష్, ముద్దాపురం సర్పంచ్ పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మానవీయ పాలనకు నిదర్శనం సీఎం బ్రేక్ ఫాస్ట్

- విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ పాలనకు నిదర్శనం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రి, విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడా లేదన్నారు.ఈ పథకం ద్వారా జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలో 67,255 మంది విద్యార్థులకు , ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 48 వేల 408 మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుందని తెలిపారు.ఈ కార్యక్రమం పేద పిల్లలకు వరమని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు.వెయ్యి గురుకులాలు ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగులలింగయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావు,అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, డీఈఓ అశోక్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణమ్మ, కమిషనర్ రామానుజులరెడ్డి, వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు జిల్లా మంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి వేలకోట నిధులను మంజూరు చేయించిన నిధులతో మునుగోడులో అభివృద్ధి పరుగులు పెట్టిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో మంజూరైన 10 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైన ప్రతి పనిని పూర్తి పూర్తి చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, మండల సీనియర్ నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, వల్లూరి పద్మా లింగయ్య, ఎంపీటీసీలు మిర్యాల లక్ష్మమ్మ బీరప్ప, పోలగోని విజయలక్ష్మి సైదులు, ఈద నిర్మల శరత్‌బాబు, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో.. చిచ్చు

- ఎన్నికలవేళ.. పదవుల లొల్లి
- గ్రూపులుగా విడిపోయిన క్యాడర్
- సోషల్ మీడియా వేదికగా విమర్శలు
- వీరులో ఐక్యత సాధ్యమేనా..?

మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రాజుకుంది. పార్టీలో పదవుల లొల్లి తారస్థాయికి చేరడంతో గ్రూపులుగా విడిపోయారు. సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేసుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలో నాయకులు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే కార్యక్రమాలు నిర్వహిస్తున్నడంతో వీరిలో ఐక్యత ఇప్పట్లో సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో క్యాడర్‌లో అయోమయం నెలకొంది.



నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రూపు పోరుకు పెట్టింది పేరుగా కాంగ్రెస్ పార్టీ ఉన్నది. ముఖ్యంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో వర్గ పోరుతో కొట్టుమిట్టాడుతుంది. 2014 కంటే ముందే కాంగ్రెస్ పార్టీలో గ్రూపు పోరు ఉండగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే గా గెలిచి అభివృద్ధి పేరుతో అప్పటిలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ దాదాపు నియోజవర్గంలో ఖాళీ అయ్యింది. కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేకపోవడంతో క్యాడర్ అయోమయంలో పడింది. అప్పటికే భాస్కర్ రావు తో పాటు బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శంకర్ నాయక్ జానారెడ్డి చొరవ మేరకు తిరిగి మాతృ పార్టీలకు వచ్చారు. అప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉండి ఓడిపోయిన అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో ఆ పార్టీ కొంత ఊపు వచ్చింది. 2018లో అసెంబ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి తీవ్ర పోటీ పడగా అనూహ్యంగా బీసీ నేత ఆర్.కృష్ణయ్యకు టికెట్ ఇచ్చి పోటీ చేయించారు. అప్పుడు క్యాడర్ మొత్తం కలిసికట్టుగా కృష్ణయ్య గెలుపు కోసం ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఆ తర్వాత ఎంపీ ఎన్నికలు రావడంతో క్యాడర్ ఐక్యంగా పనిచేసే ఎంపీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజవర్గం నుండి 7వేల ఓట్లు కు పైగా మెజార్టీ తీసుకొచ్చారు. అప్పటికే రెండు గ్రూపులుగా చీలిపోయి కాంగ్రెస్ నాయకత్వం పనిచేస్తూ వచ్చిన ఎన్నికలో మాత్రం కలిసి పనిచేశారు. 2020లో మున్సిపల్ ఎన్నికలు రావడంతో అప్పటికే సామాజిక సేవలో ఉన్న బత్తుల లక్ష్మారెడ్డి ఆయన అనుచరులు ఒత్తిడి మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేసే మెజార్టీ స్థానాలు గెలుపొందారు. అప్పటినుండి అందరూ కలిసికట్టుగా ఉండి బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీని బలోపేతం చేశారు. ఇప్పుడు ఎన్నికలవేళ పాత, కొత్త మన తేడా రావడంతో టికెట్ కోసం నాయకులు ఎవరికి వారే ప్రయత్నం చేస్తున్నడంతో క్యాడర్ వర్గాలుగా విడిపోయారు. ప్రధానంగా మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డితో కలిసి శంకర్ నాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ గ్రూపులుగా పని చేస్తున్నాయి. గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయిన అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర పదవిలో ఉండి తన క్యాడర్ కాపాడుకుంటూ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. దీనికి బీసీలు కూడా తమకు టికెట్ కావాలని బడా నాయకులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. టికెట్ రేసుల నేపథ్యంలో కాంగ్రెస్ క్యాడర్ గ్రూపులుగా విడిపోయింది.

సోషల్ మీడియా వేదికగా విమర్శలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించి చైతన్యపరచవలసిన కాంగ్రెస్ నాయకులు సొంత నాయకుల పైనే విమర్శలు చేసుకుంటున్నారు. అధికార పార్టీ అభ్యర్థి వైఫల్యాలను పోస్ట్ చేయాల్సిన నాయకులు ఒకరిపై మరొకరు సోషల్ మీడియాలో విమర్శలు చేసుకుంటున్నారు. టికెట్‌కు అడ్డు వస్తున్నారని బిఎల్ఆర్ గ్రూపు మాజీ మంత్రి జానారెడ్డి పై , డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ పై తీవ్ర విమర్శలు అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. తన కొడుకు రఘువీరారెడ్డికి ఎలాగైనా టికెట్ ఇప్పించాలని జానారెడ్డి పట్టుబడుతున్నారు . దీంతో తనకు టికెట్ రాకపోతే నియోజవర్గంలో జానారెడ్డిని తిరగనివ్వమని, శంకర్ నాయక్ అధికార బీఆర్ఎస్‌కు కోవర్టుగా వ్యవహరిస్తున్నాడని అనేక భూములను కబ్జా చేశారని పోస్టులు పెడుతున్నారు. పైగా ఇటీవల ప్రకటించిన నూతన కమిటీలు చెల్లవని అది పీసీసీ అనుమతి లేదని పోస్టులు పెడుతున్నారు. దీంతో మనస్థాపానికి గురైన డీసీసీ అధ్యక్షుడు తన క్యాడర్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తనపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కావాలని కొందరు తనను, మాజీ మంత్రి జానారెడ్డిని అవమానపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని విమర్శించారు. అలా చేస్తే పార్టీ పరంగా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. పీసీసీ అనుమతితోనే కొత్త కమిటీలు ఏర్పాటు చేశామని, ఆ కమిటీలు అమలులోకి వచ్చాయని చెప్పారు. పార్టీలో ప్రొటోకాల్ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో క్యాడర్ రెండు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే అనే రీతిలో వివరిస్తున్నారు.

ఐక్యత సాధ్యమేనా...

కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం పెద్ద ఎత్తున పోటీపడుతున్నడంతో నాయకులు కూడా వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టికెట్ ఎవరికి వచ్చిన అందరు కలిసి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటామని బహిరంగంగా చెబుతున్నప్పటికీ ఎన్నికల్లో నాయకులు కలిసికట్టుగా పని చేసే పరిస్థితి కనిపించడం లేదు. టికెట్ రాకపోతే ఇతర పార్టీ నుంచైనా, అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని బత్తుల లక్ష్మారెడ్డి నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీంతో అతనికి కాకుండా వేరే వారికి టికెట్ వస్తే సగం వరకు క్యాడర్ విడిపోయే అవకాశముంది. ఒకవేళ బిఎల్ఆర్ కి టికెట్ వస్తే మరో వర్గం కలిసి పని చేసే అవకాశం కనిపించడం లేదు. వీరిలో ఎవరికి టికెట్ వచ్చినా మరో గ్రూపు పని చేసే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో వీరిలో ఐక్యత సాధ్యమవుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో పోలీసు చేపట్టవలసిన వ్యూహాలు, ముందస్తు ప్రణాళిక చర్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల నియమాలని అమలు చేస్తూ ప్రజలు స్వేచ్ఛావిత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం పటిష్టమైన పోలీసు భద్రతను కల్పించడం పోలీస్ ముఖ్య విధి అన్నారు. ఇందుకోసం సిబ్బంది గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం పనిచేయాలని కోరారు. అక్రమ రవాణాను నిరోధించడం కోసం పటిష్టంగా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల పరిస్థితులు పోలీసు అదుపులో ఉంటాయని చెప్పారు. నకిలీ మద్యం, నార్కోటిక్ పదార్థాలు, గుడుంబా, రశీదు లు లేనటువంటి విలువైన ఆభరణాలు, అక్రమ డబ్బు ఎట్టి పరిస్థితుల్లో సరఫరా,రవాణా జరగడానికి వీలు లేదని తెలిపారు. ఎన్నికల నియమల అమలుకు అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా పనిచేయాలని కోరారు. స్థానికంగా పరిస్థితులను అదుపులో ఉంచుకోవాలని సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలని సూచించారు.ప్రజావ్యవస్థకు సమాజానికి భంగం కలిగించే టటువంటి వ్యవస్థీకృతమైన కార్యకలాపాలను పకడ్బందీగా నిరోధించాలని పేర్కొన్నారు. అలాంటి చర్యలు జరగకుండా చూడాలని కోరారు. సరిహద్దు ప్రాంతాల నుండి జిల్లాలోకి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నిఘా బలోపేతం చేస్తూ పనిచేయాలని పేర్కొన్నారు.జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బాగా పెంచాలని, వాహన తనిఖీలను పకడ్బందీగా చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం,డీసీఆర్బీ డీఎస్పీ రవి, యాంటీ నార్కోటిక్ విభాగం డీఎస్పీ, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, సీబరాజశేఖర్, అశోక్, మురారి, ఎస్సై పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను కలిసి చల్లా శ్రీలతరెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇటీవల నేరేడుచర్ల మున్సిపల్ వైస్‌చైర్మెన్ పదవికి బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్ష పదవికి ఏకకాలంలో రాజీనామా చేసిన చల్లా శ్రీలతరెడ్డి అడుగులు బీజేపీలో చేరడానికి సిద్ధం అవుతున్నాయా అన్న చర్చ నేరేడుచర్లలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి వైఖరిపై కొంతకాలంగా అసంతృప్తిగా ఆమె బీఆర్ఎస్‌ను వీడారు. అంతేకాకుండా తన కుటుంబసభ్యులతో కలిసి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ను, చేరికల కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్‌ను, తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిలను ఆమె శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. శ్రీలతరెడ్డితో పాటు ఆమె భర్త విజయభాస్కర్‌రెడ్డి, సోదరుడు పోరెడ్డి కిషోర్ రెడ్డిలతో ఆమె బీజేపీ అగ్ర నాయకులను కలిసి శాలువాలతో సన్మానించారు. త్వరలోనే ఆ పార్టీలో చేరడానికి తన కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులతో చర్చించి రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు సమాచారం. అయితే హుజూర్‌నగర్ అసెంబ్లీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ నుండి టికెట్ ఇచ్చే పక్షంలో ఆమె ఆ పార్టీ చేరడానికి షరతు విధించిందని,ఆ పార్టీ నాయకత్వం కూడా అందుకు అంగీకరించినట్టు తెలిసింది.అన్ని అనుకూలిస్తే బీజేపీ తరపున చల్లా శ్రీలతరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి పోటీ చేయడం ఖాయమే సంకేతాలు వెలువడుతున్నాయి.

రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్య మంత్రి కేసీఆర్ నేతృత్వంలో , తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో షాదీ ఖానా ఫంక్షన్ హాల్‌లో గృహ లక్ష్మి పథకం లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలోనే అన్ని వర్గాలకూ సంచిత న్యాయం కలుగుతుందని చెప్పారు.గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి. సంప్రదాయాలు ప్రపంచమంతా విస్తరించడం సంతోషంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి. జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్ , పో రెడ్డి.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ పస్పురి శంకరయ్య, వైస్ చైర్మెన్, మొరిగాడి. మాధవి వెంకటేష్, పురపాలక కమిషనర్. చక్రపాణి , తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో . జ్ఞాన ప్రకాష్ రావు, సర్పంచులు ఆరుట్ల. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి , బక్క .రాంప్రసాద్, వంగాల . శ్రీశైలంవ,బండ . పద్మ పర్వతాలు ,. వడ్ల . నవ్య శోభన్ బాబు ,మార్కెట్ డైరెక్టర్ కుండే.సంపత్,వార్డు కౌన్సిలర్లు బెతి. రాములు,రాయపురం. నరసింహులు, మొర్తాల.సునీత రమణారెడ్డి, జూకంటి. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



దళిత బంధు పథకం దేశానికి ఆదర్శం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నవ తెలంగాణ-అడ్డగూడూరు

దళిత బంధు పథకం దేశానికి ఆదర్శం అని తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ : గాధరి కిషోర్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో శుక్ర వారం ? 9.5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన %రాజ% కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించి, అనంతరం ఎంపిడివో కార్యాలయంలో దళిత బంధు పథకం అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు : దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికి ఆదర్శమన్నారు.లబ్ధిదారులు అధికారులకు, నాయకులకు ఒక పైసా కూడా చెల్లించవద్దని సూచించారు. దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.మూడోసారి సీఎం కేసీఆర్ కు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ త్రివేణి దుర్గయ్య, ఎంపీటీసి భారతమ్మ, ఎంపీడీవో చంద్రమౌళి, ఎమ్మార్వో శేషగిరిరావు, నాయకులు మహేంద్రనాథ్, జనార్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దేవగిరి, బాబుమాహాజన్, అశోక్, జగన్ అరవింద్, విద్యాసాగర్, పరమేష్ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తదతరులు పాల్గొన్నారు.

'వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తడాఖా చూపిస్తాం'



నవతెలంగాణ-త్రిపురారం

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతూ ఈ ఎన్నికల్లో కూడా గెలవడానికి ప్రయత్నం చేస్తుందని, ఈ బీఆర్ఎస్ పార్టీ కుతంత్రాలను తిప్పి కొట్టాలని మాజీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంత్రి జానారెడ్డి కుమారుడు జై వీర్‌రెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో శుక్రవారం త్రిపురారం మండల కేంద్రం లో ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధ్భంగా జై వీర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగణకు ఇటీవల వచ్చిన శ్రీమతి సోనియా గాంధీ వచ్చి 6 గ్యా రంటి పథకాలను ప్రకటించిన నేపథ్యం కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి ఇంటి, గడప గడపకు ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే అర్థరహితంగా మాట్లడుతూ అవాకులు చావాకులు వెళుతున్నా సమావేశం ఉద్దేశంను కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, కార్యనిర్వాక అధ్యక్షుడు బిట్టు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షకులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సైదులు, పీటీ రవి, పండు, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఒగోడు గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తున్నాడని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, ఒగొడ్ సర్పంచ్ అబ్బగొని విజయలక్ష్మి శ్రీను, నడిగుడెం సర్పంచ్ మాధ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోదాడకు రెండు కోర్టులు మంజూరు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ప్రస్తుతమున్న 2 కోర్టులకు అదనంగా మరో 2 కోర్టులు మంజూరయ్యాయి. ఈ మేరకు న్యాయ శాఖ నుండి శుక్రవారం జీ ఓ 60 ను వెలువరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 59 నూతన కోర్టులు ఏర్పాటు చేస్తుండగా కోదాడలో ప్రస్తుతమున్న 2 కోర్టులకు అదనంగా మరో 2 కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం పట్టణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లు వుండగా, తాజాగా సీనియర్ సివిల్ జడ్జి, 2 అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరయ్యాయి. కోదాడకు నూతనంగా 2 కోర్టుల మంజూరు పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున రావు, సెక్రటరీ సాధు శరత్ బాబు, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తమ హర్షం వ్యక్తం చేశారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులు స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు.కొత్త కోర్టుల ఏర్పాటు తో నియోజకవర్గ ప్రజలకు, కక్షి దారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వారు అన్నారు. నూతన కోర్టుల ఏర్పాటులో ఎంఎల్ఏ బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారం మరువలేనిదన్నారు.వారి కృషి వల్లనే నూతన కోర్టుల ఏర్పాటు జరుగుతున్నదని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే కోర్టు ల ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మహిళల సంక్షేమానికి ప్రతీకగా బతుకమ్మ చీరలు

నవతెలంగాణ-నాగారం

మహిళల సంక్షేమానికి ప్రతీకగా బతుకమ్మ చీరల పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎంపీపీ కూరంమణివెంకన్న అన్నారు.శుక్రవారం నాగారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, సర్పంచ్ షేక్ నాగుల్‌మీరా, ఉప సర్పంచ్ పొదిల శ్రీను,వార్డు సభ్యులు రామ్‌బ్రహ్మాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో బతుకమ్మ చీరలను ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్,స్థానిక సర్పంచ్ నల్లురామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

తిరుమలగిరి :మండలం కన్నారెడ్డికుంటతండాలో సర్పంచ్ లకావత్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ స్నేహలత చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సరిత గ్రామ ఎంపీటీసీ జుమ్మిలల్, గ్రామశాఖ అధ్యక్షుడు సైదా పాల్గొన్నారు.

నేరేడుచర్ల:తెలంగాణ ఆడపడుచులకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబుతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ లలిత భరత్,షేక్‌షహనాజ్, తాళ్లూరి సాయిరాం, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలకేంద్రంలో మహిళలకు బతుకమ్మచీరలను రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ.రజాక్ పంపిణీ చేశారు. మండలంలోని గోరెంట్ల గ్రామంలో సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామర్ల వెంకన్న, ఎంపీటీసీ సిరంశెట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండలకేంద్రంలో ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, ఆశా వర్కర్ల సంఘం జిల్లా కన్వీనర్ నకిరేకంటి కవిత,ఆశాలు గోవర్ధన, ఇందిర, రమణ, జ్యోతి, నీలమ్మ, కనకమ్మ, సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరలను శుక్రవారం సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శి శర్మ, కారోబార్ శంబయ్య, సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

8న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అక్టోబర్ 8న ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంగతుర్తి ఆవరణలో నిర్వహిస్తున్నట్టు పూర్వ విద్యార్థుల సమ్మేళన సభ్యుడు వర్దెల్లి కృష్ణ తెలిపారు.కార్యక్రమానికి ఆనాటి మ గురువులు సుమారు పదిమంది హాజరవుతున్నారని తెలిపారు.నాటి విద్యార్థులందరూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మంత్రి శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గకేంద్రంలో పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలను పాడి రైతులు, గోపాల మిత్రులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచాల శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఆల్దాస్ లింగయ్య, ఈవో డీఎల్‌డీఏ శ్రీనివాస్‌రెడ్డి, తుంగతుర్తి ఏడీ డాక్టర్ బయగాని రవిప్రసాద్‌గౌడ్, సూపర్వైజర్ ఎల్.శ్రీనివాస్,శ్రవణ్‌కుమార్,సైదులు, లింగయ్య, లింగమల్లు, ప్రసాద్, సోమయ్య,శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

కేసీఆరే తెలంగాణ ప్రజలకు గ్యారెంటీ

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కేసీఆరే తెలంగాణకు గ్యారంటీ, బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ సమాజానికి వారంటీ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.గత పాలకుల హయాంలో ఆదరణకు నోచుకొని కులవృత్తులకు సీఎంకేసీఆర్ మళ్లీ జీవం పోశారన్నారు. సూర్యాపేటలో కులమతాలకతీతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.ఒకవైపు జిల్లా అభివృద్ధి మరోవైపు కులసంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని, ఆత్మగౌరవానికి ప్రతీకగా కులసంఘాల భవనాలు నిర్మిస్తున్నామన్నారు.కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించడం ద్వారా వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపిన ఘనత కేసిఆర్ దే అన్నారు. మనుషులను నాగరికత సమాజం వైపు నడిపియడంలో శాలివాహన కులస్తులదే ప్రముఖపాత్ర అని కొనియాడారు. 62 ఏళ్ల పరాయిపాలెంలో దగా పడిన సూర్యాపేటను తొమ్మిదన్నరేండ్ల కాలంలో 7,500 కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంతా సమానమే అంటూ అందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న కేసీఆర్ కు సబండవర్గాలు అండగా ఉండాలని, రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్కు ఓటేసి హ్యాట్రిక్ విజయం లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

మాదిగలకే టికెట్లు కేటాయించాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గం లో రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రధాన రాజకీయ పార్టీలు మాదిగలకే కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ రిజర్వుడు అయిన తుంగతుర్తి నియోజకవర్గంలో 60 వేల ఓట్ల పైచిలుకు ఉన్నా, మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వకుండా నియోజకవర్గంలో ఏమాత్రం ప్రభావం లేని 15 వేల ఓట్లు లేని మాలలకు ప్రధాన రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించి మాదిగలను తుంగతుర్తి నియోజకవర్గంలో పూర్తిగా రాజకీయానికి అణచివేతకు గురిచేస్తున్నాయని తెలిపారు. మాదిగల అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలకు రాజకీయ పార్టీలు తెరలేపాయాయని తెలిపారు. నియోజకవర్గంలో మాదిగల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న పార్టీలను ఈసారి ఎన్నికల్లో ఓడించి తీరుతామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో రెండు దఫాలుగా ప్రధాన రాజకీయ పార్టీలు మాలలకే టికెట్లు కేటాయించి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశాయని తెలిపారు.ఈ సారైనా మాదిగ సామాజికవర్గానికి న్యాయం చేయాలన్నారు. మాదిగలకు టికెట్లు కేటాయించిన రాజకీయ పార్టీకి పూర్తిస్థాయిగా అండగా ఉండి నిలబడి ఎమ్మార్పీఎస్ తరపున ప్రత్యక్షమైన పాత్ర పోషించి గెలిపిస్తామని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి బాలయ్య,ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను,జాతీయ కార్యదర్శి బొజ్జసైదులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడసునీల్, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల ఇన్‌చార్జి పడిశాల ప్రశాంత్,వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న,ఎంఎస్పీ జిల్లా కమిటీ నాయకులు పోలేపాక అంజయ్య, ఎమ్మార్పీఎస్ అరవపల్లి మండల ఇన్‌చార్జి చెడుపాక గంగరాజు,. ఎమ్మార్పీఎస్ మద్దిరాల మండల కమిటీ నాయకులు రాంపాక విజయ్, మూరగుండ్ల వీరన్న, ఎమ్మార్పీఎస్ అర్వపల్లి మండల కమిటీ నాయకులు ఇటుకల చిరంజీవి, నూతనకల్ మండలం కమిటీ నాయకులు గంగాధరి లక్ష్మీకాంత్, మాతంగి గోవర్ధన్, పాల్వాయి దేవదాస్, కందుకూరి చంద్రయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు చెల్లించే వరకు సమ్మెను విరమించం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

సీఎంకేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు అందజేస్తానన్న గౌరవ వేతనాలు, ఏరియర్స్ చెల్లించేంతవరకు సమ్మె విరమించేది లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేపట్టి తొమ్మిది రోజులైనా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో రాళ్లబండి మంగమ్మ, పిల్లుట్ల లక్ష్మి,సప్పిడి సావిత్రి, ఓదరి దేశమని, సరిత,సామ్రాజ్యం,ఎల్లావుల సూరమ్మ, సత్యావతి, జక్కుల నాగమణి, విశాలాంధ్ర, లక్ష్మి, పద్మ, విజయలక్ష్మివెంకటమ్మ, లక్ష్మి, వీరమ్మ



మేళ్లచెర్వులో...

వరలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం,మధ్యాహ్న భోజన కార్మికులు ధనమ్మ, నాగమ్మ, లింగమ్మ, జె.సైదమ్మ,సరోజ న,స్వప్న, ప్రమీల, రంగమ్మ,చంద్రమ్మ సైదమ్మ,పాపమ్మ,లక్ష్మి, సువార్త, సుభద్ర,మణి, కోటమ్మ,నర్సమ్మ పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలకేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె సీఐటీయూ ఆధ్వర్యంలో 9వ రోజుకు చేరింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు, లక్ష్మి, ప్రమీల, ఎస్‌కె కమురు, శివపార్వతి, సైదమ్మ, వాడ కొప్పుల లక్ష్మి, మహాలక్ష్మి, తేరోజమ్మ, మాధవి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలకేంద్రంలో మధ్యాహ్నభోజన వర్కర్ల సమ్మె కొనసాగింది.

ఇంటి పర్మిషన్‌కు రూ.10 వేలివ్వాలిందే

- కురుమేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి లీలలు
- వికలాంగురాలిపై కనికరం లేదా..సారు..!
- కలెక్టర్‌కు ఫిర్యాదు ఇచ్చిన పట్టింపు లేదా?

నవతెలంగాణ-చింతపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విద్యా, వైద్యం, ఉద్యోగం దిశలో పనిచేస్తున్నప్పటికీ... ఉద్యోగంలో పనిచేసే ఉద్యోగస్తులు మాత్రం చిన్న పని నుండి పెద్ద పని వరకు ఎంత ఇస్తావు అన్న మాట తప్ప...మీ పని చేసి పెడతాలే అనే అధికారులు మాత్రం కరువయ్యారని ప్రజలు చెబుతున్నారు.చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశీ చేసే పనులకు మాత్రం తప్పనిసరిగా పైకం చెల్లించుకోవాల్సిందే. గతంలో మండలంలోని నసర్లపల్లి గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహించిన సమయంలో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడని, అతనిపై పైఅధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. అయినప్పటికీ బదిలీపై కురుమేడు గ్రామ కార్యదర్శిగా వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు.. ఆయన ఆడిందే.. ఆట.. పాడిందే. పాట.. అన్న చందంగా మారింది. కురుమేడు గ్రామానికి చెందిన ఇందిరమ్మకు ప్రభుత్వం వారు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలో.. ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ కావాలని, తమ పేరు మీద ఆన్‌లైన్‌లో చేయాలని అడిగినందుకు రూ.10 వేలు ఇవ్వాలని కోరగా .. అంత ఇచ్చుకోలేమని వృద్ధురాలు అయినా వికలాంగురాలు, తల్లి ఇద్దరు బతిమిలాడగా ప్రస్తుతం రూ.5 వేలు, తర్వాత రూ.5 వేలు మధ్యవర్తి మనుషులతో భేరసారాలు ఆడినట్టు తెలిసింది.తనకు వచ్చే వికలాంగుల పెన్షన్ రూ.4000 తో, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ 2000 కలిపి రూ.6000 ముట్ట చెప్పానని బాధితురాలు వాపోయింది. మిగతా నాలుగు వేలు ఇస్తేనే తప్ప అన్‌లైన్‌లో పునరుద్ధరీకరించలేమని, నిరభ్యంతర ధ్రువీకరణ, పత్రం మాత్రమే ఇచ్చి మిగతా డబ్బులు ఇస్తేనే తప్ప ఆన్‌లైన్‌లో పెట్ట లేమని రివిజన్ రిజిస్టర్‌లో రాయలేమని తెలిపాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి చెప్పినా, అధికారులకు చెప్పిన, విలేకరులకు చెప్పిన నీ ఇల్లు మాత్రం నీకు దక్కకుండా చేస్తానని కన్నెర్ర చేస్తున్నాడని వారు తెలిపారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఇంతవరకు ఎవరు న్యాయం చేయలేదని వికలాంగురాలైన బాధితురాలు, వృద్ధాప్యంలో ఉన్న తల్లి కన్నీరు మున్నీరు అవుతున్నారు. వృద్ధురాలైన తల్లి తన కూతురు పెళ్లి అయిన నాటి నుండి కుమార్తె పుట్టినప్పటి వరకు తన దగ్గరే ఉంటుందని ఇద్దరికీ వచ్చే ఆసరా పింఛన్‌తో జీవనం గడుపుతున్నామని వృద్ధురాలైన తల్లి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎంక్వయిరీ చేసి వృద్ధురాలైన తల్లి వికలాంగురాలైన ఇందిరమ్మను ఆదుకోవాలని కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

వికలాంగురాలు-ఇందిరమ్మ

వృద్ధురాలైన తల్లి, వికలాంగురాలైన తనను పంచాయతీ కార్యదర్శి డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులు పెట్టడం చాలా బాధాకరం.నాలాంటి వికలాంగురాలు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇలాంటి పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి.అతనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

నమ్మకానికి మారు పేరు యాదవులు

నవతెలంగాణ-సూర్యాపేట

యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవసరమైన ప్రేరణ ఇవ్వడానికి యాదవ సంఘం భవనం ఉపయోగపడాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక ఐలాపురం వద్ద రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంక్షేమ భవన్ కు ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు.యాదవుల ఆత్మగౌరవానికి వేదికగా యాదవ సంక్షేమ భవన్ ఉన్నారని ఆకాంక్షించారు.యాదవ సంక్షేమ భవనాన్ని ఏడాదిలో నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు .ఏ అండ లేని యాదవ సోదరులకు యాదవ సంక్షేమ భవన్ అండగా నిలవాలని ఆకాంక్షించారు. కొంత నిధి కూడా సమకూర్చుకుని వాటి ద్వారా యాదవ కుటుంబాల్లో చదువుకునే వారికి, వైద్యం అవసరం ఉన్న వారికి అండగా ఉందామని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. గొల్ల, కుర్మలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో 75 శాతం సబ్సిడీపై గొర్రెల పంపిణీ చేపట్టడం జరిగిందని చెప్పారు. దీంతో మాంసం ఉత్పత్తిలోని తెలంగాణ రాష్ట్రం దేశంలో నంబర్ వన్ గా నిలిచిందన్నారు.గత ప్రభుత్వాలు యాదవులను కేవలం ఓటు బ్యాంకు మాదిరిగానే చూశాయని, అభివృద్ధి గురించి పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మంది యాదవులకు ఎమ్మెల్యేలు గా అందులో నల్గొండ జిల్లాకు చెందిన 12 నియోజకవర్గాల్లో ఇద్దరు యాదవ ఎమ్మెల్యేలు, రాజ్యసభ సభ్యుడు ఉండడం యాదవ పక్షపాత ప్రభుత్వం బీఆర్ఎస్ అనడానికి నిదర్శనం అన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు గా అవకాశం కల్పించి రాజకీయంగా పెద్దపీట వేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగ యాదవ్,జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్,నాయకులు బత్తుల జానీ యాదవ్,మద్ది శ్రీనివాస్ యాదవ్, మతకల చలపతిరావు, సుంకరి శ్రీనివాస్, జటంగి వెంకటేశ్వర్లు,వజ్జే వీరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన మాచర్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట నాయకులు ఎండీ.యూసుఫ్, చనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, చనగోని నాగరాజు, గాదె రాంచంద్రయ్య, దాసరి రాం చంద్రయ్య, వెంకన్న, కృష్ణ, పందిరి సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రవి

నవతెలంగాణ-దేవరకొండ



ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రామావత్ రవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సిహెచ్.రామరాజు వ్యవహరించారు. హైదరాబాద్ లోని చంచల్గూడ డిగ్రీ కళాశాలలో పనిచేస్తూ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది దేవరకొండ బదిలీ అయ్యారు. ఇదే కళాశాలలో బీకాం డిగ్రీ పూర్తి చేసి గోల్డ్ మెడల్ పొందారు. నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ రవికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాప కేతర బృందంతో పాటు విద్యార్థులు, పలువురు అభినందనలు తెలిపారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలు శుక్రవారం పంపిణీ చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో చీరలు మహిళలకు అందించారు. పట్టణంలోని 25 వార్డులో కౌన్సిలర్ వంగల నిరంజన్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు దసరా పండుగ ఘనంగా, సంతోషంగా చేసుకోవాలన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలంలోని శివన్నగూడ,కుదభక్షపల్లి, రాజుపేటతండా, మర్రిగూడ, వట్టిపల్లి గ్రామాలలో శుక్రవారం 10,479 బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా శివన్నగూడ గ్రామంలో స్మశాన వాటికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, ఎంపీడీవో జే.వెంకటేశ్వర్‌రావు, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, శివన్నగూడ సర్పంచ్ సబితా యాదగిరిరెడ్డి, కుదభక్షపల్లి సర్పంచ్ సుధాకర్‌నాయక్, రాజుపేట తండా సర్పంచ్ సక్కుబాయి బిచ్చు నాయక్, సంబంధిత గ్రామాల కార్యదర్శులు, వీవో అధ్యక్షులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలంలోని ఎల్లాపురం తండా ఎంపీపీఎస్ పాఠశాల నందు జిల్లా, నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయులు నరేందర్, నవతలకు శుక్రవారం ఆపాఠశాల ఉపాధ్యాయుల తరపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ఎల్లాపురం తండా ఎస్ఎంసి చైర్మన్ కొర్ర శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి నాణ్యమైన విద్య అందించడానికి మంచి ఉపాధ్యాయుల వలన మాత్రమే సాధ్యమన్నారు. ఉపాధ్యాయులు నరేందర్ ఉపాధ్యాయురాలు నవత అవార్డు గ్రహీతలుగా 100శాతం అర్హులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నోవా, ఉపాధ్యాయురాలు సుశీల, స్వాతి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, కొర్ర అశోక్‌నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత విధానంతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రైతులు పత్తి పంటను అధిక సాంద్రత విధానంలో పంటను సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయాధికారి వెంకన్న అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో అధిక సాంద్రత విధానంలో రైతులు సాగు చేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత విధానంలో పత్తి పంటను సాగు చేయడం వలన పత్తి పంట ఒకేసారి క్రాప్ దిగుబడి వస్తుందని, మరల తిరిగి యాసంగి సాగుకు వేరే పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఇటి రకం పంటను సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం విత్తనాల ఖర్చులను అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్, రైతులు బొడ్డుపల్లి లాలయ్య, ధనయ్య, ముత్తయ్య, నరసింహ, ముత్యాలు, చంద్రయ్య, లాల్ మహ్మద్, అంజయ్య, బుచ్చయ్య, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శక్తి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ కేంద్రంలో 36 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ శక్తి భవనాన్ని శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా సంక్షేమ పథకాలను అమలు పరుస్తుందని అన్నారు . రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదరించి మూడోసారి అధికారంలోకి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కోనేటి ఎల్లయ్య ,ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం రసా భసాగా సాగింది. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం రసాభసాగా సాగింది. సమావేశం ప్రారంభంలో వెలిమినేడు ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నరసింహ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి మండల పరిషత్ యొక్క ఆదాయ వ్యయాల గురించి ఎన్నిసార్లు మీటింగ్లో ప్రస్తావించిన లెక్కలు తెలుపకుండా ఇప్పటివరకు వాయిదా వేసుకుంటూ వచ్చారు.మూడుసార్లు ఎంపీడీవోకి వినతిపత్రం కూడా అందజేయడం జరిగిందని వాపోయారు. సభ మొదట్లోనే ఆదాయవ్యయల గురించి చర్చించాలని డిమాండ్ చేస్తూ సమావేశం లో ధర్నాకు దిగారు. ఈ లెక్కలు చెప్పడానికి ఎంపీడీవో రాని కారణంగా సభ వాయిదా వేయాలని ఆమె కోరారు. ఈ విషయంలో ఎంపీపీ,ఎంపిఓ చొరవ చేసుకొని ఎంపీడీవోతో చరవాణితో మాట్లాడి ఈ నెల 12వ తేదీన సభాముఖంగా తెలియవరుస్తామని చెప్పడంతో ఆమె సభను కొనసాగించడానికి ఒప్పుకున్నారు.ఈ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఆదాయవ్యాయాల సమస్యకు ప్రధాన కారణం గత నాలుగు సంవత్సరాల నుండి జీఎఫ్, ఎస్ఎఫ్ సి, 14వ-15వ ఆర్థిక సంఘం నిధులు మండల పరిషత్ కు వచ్చినవి, ఖర్చయినవి, ఆఫీస్ ఖర్చులకు సంబంధించిన బిల్లులు మరియు ఎంబి రికార్డులు, ఎవరి పేరుతో డ్రా చేశారు ఆ బిల్లులకు సంబంధించిన మొత్తం వివరాలు తెలియజేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాం రెడ్డి, ఎంపిటిసిలు నీత రమణారెడ్డి, దేవరపల్లి సత్తిరెడ్డి గొలనుకొండ దశరథ పెద్ద బోయిన సత్తయ్య సర్పంచులు అద్దెల నర్సిరెడ్డి కంచర్ల శ్రీనివాస్ రెడ్డి కక్కిరేణి బొందయ్య ఉయ్యాల సత్తయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా వస్తువులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు



గ్రామాలలో క్రీడలపై ఆసక్తి కలిగిన యువత రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం నుండి అందిస్తున్న క్రీడా వస్తువులను యువత సద్వినియోగం చేసుకొని క్రీడారంగంలో రన్నించాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి మండలంలోని ప్రతి గ్రామానికి వచ్చిన క్రీడా వస్తువులను గ్రామ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీఓ సుమలత, కార్యదర్శులు ఎస్ .మురళీమోహన్, వెంకటేశ్వర్లు, సైదులు, జానకిరామ్, చిలువేరు వెంకటేష్, అశోక్‌రెడ్డి, పి.సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సముద్రాల ఉపేందర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సముద్రాల ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ సముద్రాల ఉపేందర్ గతంలో మ్యాథమెటిక్స్ అధ్యాపకుడిగా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో పనిచేశారు. డాక్టర్ గన్ శ్యామ్ ఎన్జీ కళాశాలకు ఇన్చార్జి ప్రిన్సిపల్‌గా ఇప్పటివరకు కొనసాగారు. కాగా ఇన్చార్జి ప్రిన్సిపల్ ఘన శ్యామ్ నుండి డాక్టర్ సముద్రాల ఉపేందర్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మునీర్, డాక్టర్ అంతటి శ్రీనివాసులు , స్టాఫ్ క్లబ్ సెక్రటరీ చంద్రశేఖర్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కొత్త ప్రిన్సిపల్ కు స్వాగతం పలికారు.



శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్

ప్రజల భద్రత పై భరోసా కల్పించడానికే
వన్ టౌన్ సిఐ సత్యనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి శుక్రవారం ఎస్పీ అపూర్వరావ్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని 1 టౌన్ పరిధిలో సిఐ సత్యనారాయణ, సిబ్బందితో కలిసి ఓల్డ్ సిటీ ఏరియా నందు ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడానికి వీధుల గుండా రూట్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ డిప్యూటీ కమాండెంట్ టీపీ భాషెల్, 1 టౌన్ సిఐ సత్యనారాయణ, ఇన్స్‌పెక్టర్ అమర్‌కుమార్ శర్మ, ఎస్ఐ శంకర్, ఆర్ఏఎఫ్ ఫోర్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వేముల వీరేశంకు భారీ ర్యాలీతో ఘన స్వాగతం

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల నకిరేకల్లు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి వస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో చిట్యాల మండలం పలు గ్రామాలనుండి వారి అనుచరులతో పంతంగి టోల్ ప్లాజా నుండి ఘన స్వాగతం పలికి బైక్‌లు, వాహనాల ర్యాలీతో వెలిమినేడు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకొని భారీ ర్యాలీతో చిట్యాల పట్టణంలో అభిమానులు స్వాగతం పలుకుతూ ఇరువురిని గజమాలతో సత్కరించారు.

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి విగ్రహానికి నివాళులు

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారిగా నకిరేకల్ నియోజకవర్గానికి వస్తున్న తెలంగాణ స్టార్ క్యాంపెయిన్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో వేముల వీరేశం వస్తున్న సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజి వద్ద నర్రా రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, నర్రా వెంకటరెడ్డి, వట్టే పిచ్చిరెడ్డి, దామనూరి పృధ్వీ, దామనూరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని పార్టీలు చేర్చాలి
పల్లా దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్, అవుట్ సోర్సింగ్ కార్మికుల్ని వెంటనే పర్మినెంట్ చేయాలని, రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండలో నిర్వహించిన మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంట్రాక్ట్ కార్మికులకు తీరని అన్యాయం చేసారని ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు కాంట్రాక్టర్ కార్మికుల జీవితాల్లో వెలుగు నింపే విధంగా వాళ్ళు ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చి అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి విశ్వనాథుల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి. ఎల్లమ్మ భాగ్యమ్మ ఏ. పద్మ, సబిత, ఉషమ్మ, ఇంద్రమ్మ, శ్యామల, జీవిత, వీరమ్మ, మంగమ్మ జాన్ బీ, టీ. పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ ర్యాంకర్‌కు అభినందన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం రాయిన్‌పాలెం గ్రామానికి చెందిన మంద నవీన్ ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో ర్యాంకు సాధించి ఎంపికయ్యారు. దీంతో శుక్రవారం ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో కేక్ కట్ చేసి అభినందించారు. ఈ సంధర్భంగా ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడ్గుల శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్‌లు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి 63 ర్యాంక్ సాధించి ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు. నవీన్‌ను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు రాణించాలని సూచించారు. నవీన్ భవిష్యత్‌లో మరిన్ని ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కోడిరెక్క జోజి, అడ్మిన్, రాజేంద్ర ప్రసాద్, శ్రీరాములు, సైదులు, అంజయ్య, బిక్షం జోసెఫ్, జయరాజు, బెజ్జం సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచుల దీవెనలు సీఎం కేసీఆర్‌కు కావాలి

నవ తెలంగాణ-త్రిపురారం



సీఎం కేసీఆర్ తన సోదరీమణులకు చీరలు పంపిణీ కార్యక్రమంగా భావించి పంపిణీ చేస్తున్న తరుణంలో అదేవిదంగా చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం పెట్టిన పథకం అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం త్రిపురారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు న్యాయం చేయడం కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతకు క్రికెట్ కేసీఆర్ కిట్లను యువతకు అందించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ అనుముల పాండమ్మ-శ్రీనివాస్ రెడ్డి, నిడమానూర్ మార్కెట్ ఛైర్మన్ మర్ల చంద్రరెడ్డి,జడ్పీటీసీ ధనవత్ భారతి -భాస్కర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు బహునూతల నరేందర్,జిల్లా రైతు బంధు డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ ఛైర్మన్ కామెర్ల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

'తాటి చెట్లు కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-చింతపల్లి

తాటి చెట్టు కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పడకండి కృష్ణయ్య, గౌడ సంఘం నేతలు అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామ శివారులోని రియల్ ఎస్టేట్ అధికారి నాలుగు ఎకరాల భూమి కొన్నప్పుడు అందులో ఉన్న తాటి చెట్లను ఎలా కొడతారని గీతా కార్మికుల సంఘం అధ్యక్షులు అడగగా.. రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అమ్మినప్పుడు తప్పనిసరిగా కొడతామని అసభ్యకరంగా మాట్లాడిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై తక్షణ చర్య తీసుకోవాలని వారు కోరారు. పోలేపల్లిలోని 43 చెట్లు కొట్టడంపై వీరి వెనక ఎవరున్నారని గౌడ గీతా కార్మిక సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎడమ కాల్వ కి నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వేములపల్లి

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు నీటి విడుదల చేసినట్టుగా మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండు మూడు మాసాల నుంచి వర్షాలు లేక భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగట్టుకుపోయాయి దీంతో ఆయకట్టు పరిధిలో ఉన్నటువంటి పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయి ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్థానిక శాసనసభ్యులు జిల్లా మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పంట పొలాల పరిస్థితిని వివరించారు దీంతో వారు వెంటనే స్పందించి రైతు సంక్షేమమే మన సంక్షేమంగా భావించి వెంటనే నీటిని విడుదల చేయమని కోరారు దీంతో ఆయన నీటిని విడుదల చేసినట్టుగా తెలిపారు. ఈ సమావేశంలో ఆయన వెంట మిర్యాలగూడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్ట మల్లేష్ గౌడ్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు మజ్జిగ సుధాకర్ రెడ్డి, కాట్రగడ్డ గోపాలరావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గౌడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో అంతర్గత రోడ్లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

నవతెలంగాణ-దేవరకొండ



నియోజకవర్గంలోని గ్రామాలలో అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న పల్లె దవాఖాన భవనం నిర్మాణం పనులకు, పాత్లవత్ తండా(పి)లో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనం,ధర్మ తాండలో రూ.2.40కోట్లతో బిటి రోడ్డు పనులకు, ఎర్రబిచ్య తాండలో రూ.2కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు,కొండబిమానపల్లి లో రూ.5లక్షలతో చేపడుతున్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు, మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం దేవరకొండ మండలం కసారం గ్రామంలో రూ.30లక్షల అభివృద్ధి పనులకు,సక్రు తాండలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు,మైనంపల్లి గ్రామంలో రూ.45లక్షల,మడమడక గ్రామంలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు, అమ్మాటివానిగూడెం గ్రామంలో 20లక్షల అభివృద్ధి పనులకు, చింతబావి గ్రామంలో రూ.30లక్షల అభివృద్ధి పనులకు,తెలుగుపల్లి గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు,బుడ్డ తాండలో రూ.30లక్షలతో నిర్మిస్తున్న బిడ్జి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం,శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, టిబిఎస్ రెడ్డి, మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, వేముల రాజు, పల్లా శ్రీకాంత్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, నేనావత్ శ్రీను, సర్పంచులు వంకునవత్ రాజ్‌కుమార్, మునుకుంట్ల విద్యావతివెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు విధిగా పరీక్షలు నిర్వహించాలి

- **డెంగ్యూ కేసులు ఎందుకు తగ్గడం లేదు..?**
- **వైద్యులని ప్రశ్నించిన కలెక్టర్**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు విధిగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ డాక్టర్ల లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డెంగ్యూ జ్వరాల గ్రామీణ ప్రాంతాల లో తగ్గాయి కానీ అర్బన్ ప్రాంతాలలో ఎందుకు తగ్గడం లేదని డాక్టర్లను ప్రశ్నించారు. జిల్లా పరిధిలోని పీహెచ్ సి లు, ఏరియా ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రులకు వచ్చే ఓపి పేషెంట్లకు ఫీవర్ టెస్టుల ను చేయాలన్నారు. ఏఎన్సీ రిజిస్ట్రేషన్ గురించి మండలాల వారీగా సమీక్షించారు. డెలివరీ కేసులను ప్రభుత్వ ఆసుపత్రిలలో పెంచాలన్నారు. ఎక్కడైనా డాక్టర్ల కొరత ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. చండురు పీహెచ్ సి కోసం అద్దె భవనం లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. డ్రగ్స్ విషయంలో మూడు నెలలకు అవసరమైన ఇండెంట్ పెట్టాలన్నారు. దాని ప్రకారం డ్రగ్స్ సప్లయ్ చేస్తారని ఆయన తెలిపారు. మెడికల్ కళాశాల నిర్మాణం త్వరిత గతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఎంహెచ్ఓ డా. కొండల్ రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

సెక్టర్ అధికారులు విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉదయాదిత్య భవన్ లో సెక్టార్ అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్ లు సందర్శించాలని అన్నారు.గ్రామాలు సందర్శించి వర్ణ రెబుల్ మ్యాపింగ్ ప్రోఫార్మా ప్రకారం పంపించాలని అన్నారు.ప్రీ పోల్,పోలింగ్ ,పోలింగ్ తర్వాత విధుల పై, ఈ.వి.యం.లు,వి.వి. ప్యాట్ లపై ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజల కోసం ఎన్నో వీలైన కార్యక్రమాలు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్లో నల్లగొండ పట్టణం, నల్గొండ రూరల్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు, గృహలక్ష్మి ప్రొసీడింగ్స్, స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి రమణాచారి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, నల్గొండ పట్టణ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, బకరం వెంకన్న, గాదె రామ్ రెడ్డి, పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదీకరణ పనుల ప్రారంభం...

ఎంతో కాలంగా అపరిశృతంగా ఉన్న నల్లగొండ పట్టణంలోని మూడో వార్డు చెందిన ఎఫ్సీఐ హమాలీ కాలనీ లో 32 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుద్దికరణను శుక్రవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించారు. రెండు ట్రాన్స్ఫార్మర్లు, 60 స్తంబాలతో పూర్తి స్థాయి విద్యుద్దికరణ జరిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పేర్ల జానయ్య మండల పార్టీ కార్యదర్శి సద్దినేని జనార్దన్ రావు, సిపిఎం నాయకులు హాశం, ఎండి. సలీం,తేదితరులు పాల్గొన్నారు.

దోమలపల్లి చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే...

దోమలపల్లి గ్రామ చెరువులో చేపల పెంపకం దారుల కొరకు ప్రభుత్వం ఉచితంగా అందించే చేప పిల్లలను ఎమ్మెల్యే కంచల భూపాల్ రెడ్డి శుక్రవారం వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి వెంకయ్య, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట రెడ్డి, స్థానిక సర్పంచ్ ఉపేంద్ర చారి, ఎంపీటీసీ రాజుపేట మల్లేష్, రంగారెడ్డి నగర్ సర్పంచ్ మామిళ్ళ సైదులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్, దోమలపల్లి గంగపుత్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు సింగం కృష్ణయ్య, అంబటి వేణు, తదితరులు పాల్గొన్నారు.

పథకం హర్షణీయమే.. అమలు జరిపితేనే మేలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఒకటి నుండి పదవతరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించటాన్ని ఎస్ఎఫ్ఐ ఆహ్వానిస్తుందని, కానీ ఈ పథకం అమలులో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ కంభంపాటి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక వైపు రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు గత రెండు సంవత్సరాలు నుండి బిల్లులు చెల్లించడం లేదని, ప్రస్తుతం ఇస్తున్న మధ్యాహ్న భోజనంకు ఒక్కోక విద్యార్థికి కేవలం రోజుకి రూ. 8 చొప్పున చెలచెల్లిస్తున్న నిధులు విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఇది ఎన్నికల స్టంట్ కాకుండా పారదర్శకంగా అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిని మధ్యాహ్న కార్మికులకు అప్పజెప్పి ఉపాధి కల్పించాలని,ఈ పథకం అమలు కేవలం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకుండా ఆచరణలో పెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపొందడం ఖాయం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజక వర్గం నుంచి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యువసేన జిల్లా అధ్యక్షుడు మామిడి కార్తీక్, ప్రధాన కార్యదర్శి పాదం అనిల్ తెలిపారు. శుక్రవారం నల్లగొండలోని ఎంపీ కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యువసేన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీ స్కీములు కచ్చితంగా అమలవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాంపల్లి అంజన్ కుమార్, సిద్దు, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తాం

డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రైతులకు, ఖాతాదారులకు నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ ద్వారా మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఎన్డీసీసీబీ బ్రాంచ్ ను నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్లు గుడిపాటి సైదులు, అందెల లింగం యాదవ్, కుంభం శ్రీనివాస్రెడ్డి, పాశం సంపత్రెడ్డి, డీసీసీబీ సీఈఓ మదన్మోహన్, ఎంపీపీ కరింపాష, జడ్పీటసీఈ చిట్ల వెంకటేశం, అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశంకు ఘన స్వాగతం

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి



ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తొలిసారి గా ఎంపీకోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి నకిరేకల్ ని యోజకవర్గానికి వస్తున్న సందర్భంగా పార్టీ నార్కట్ పల్లి మండల అధ్యక్షుడు బత్తుల ఉశయ్య ఆధ్వర్యంలో శుక్రవారం భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో కా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా నకిరేకల్ కు వెళ్లారు. మాజీ జడ్పీటీసీ ' సత్తయ్య, సర్పంచులు కొండయ్య, రాజు, మాజీ సర్పంచులు అచ్చాలు, స్వామి ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, నాయకులు జేరిపోతుల భరత్ పశుపతి, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : కాంగ్రెస్‌లో చేరిన తర్వాత మొదటిసారిగా శుక్రవారం నకిరేకల్ వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇరువురు నాయకులను పెద్ద గజమాలతో సత్కరించారు. ఈ సమయంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కార్మికులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని భువనగిరి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, జంపాల వెంకన్న, జెల్ల వెంకటేశం, ఏర్పుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఘనంగా స్వాగత వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థుల స్వాగత వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వారిలో ఉండే భయాన్ని తొలగించి వారికి మార్గదర్శకులుగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి, కృషి ఐటిఐ ప్రిన్సిపల్ రమేష్, వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, బివి రెడ్డి, వెంకటేష్, గోపాలకృష్ణ, వాత్సల్య డిఫెన్స్ అకాడమీ నగేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దండు మల్కాపురంలో బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం దండు మల్కాపురం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఎలువర్తి యాదగిరి,ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు చేతుల మీదగా మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలువర్తి యాదగిరి,ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మదసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ,వార్డు సభ్యులు అనిల్ కుమార్, రేఖబల్వంత్ రెడ్డి,సాయికిరణ్,సునీతవెంకటేష్,సల్మాభీ,కృష్ణ గ్రామ పెద్దలు మల్లేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పులిగిల్లలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

పులిగిల్ల గ్రామంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ పంచాయితీని ముట్టడించి, ధర్నా నిర్వహించి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో గ్రామ సభలకు సంబంధం లేకుండా ఏకపక్షంగా తమ పార్టీ కార్యకర్తలకు కేటాయించుకోవడం సిగ్గుచేటని వెంటనే గ్రామ సభల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపును గ్రామ సభల ద్వారా ఎంపిక చేయకపోతే గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు వేముల నాగరాజు, వేముల అనిల్,పల్లర్ల మహేష్,మంద రాజు,పోషమ్మఅండాలు,సంగపక మాధవి,వేముల సంతోష పాల్గొన్నారు

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భువనగిరి

గృహలక్ష్మి ప్రొస్టిక్స్ కాపీలను లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిసి లబ్ధిదరులను తీసుకొని ఏకే ప్యాలెస్కి వెళ్లినటువంటి ప్రజాప్రతితులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ మాట్లాడుతూ పేదలకు గుహలక్ష్మీ పథకం కింద ఇల్లు కట్టుకోవడానికి మూడు లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, కార్యదర్శి పంచద్దుల, కౌన్సిలర్స్ రత్నపురం బలరాం ,జనగాం కవిత నరసింహ చారి ,నల్లమాసు సుమ వెంకటేశ్వర్లు ,బొర్ర రాకేష్ , పుల్ల శివశంకర్,మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వైజయంతి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్ పాల్గొన్నారు.

ఉరేసుకొని చత్తీస్‌ఘఢ్ వాసి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో శ్రీరామ టింబర్ డిపోలో హెల్పర్ గా పనిచేస్తున్న సోమనాథ్ నాగు అలియాస్ సోము తండ్రి ప్రభు వయస్సు 23 సంలు ఇతనిది చతిస్గడ్ రాష్ట్రం,బస్తరు జిల్లా, చిత్రకోట్ కు చెందిన చెందినవాడు.ఇతను గత 3 సంవత్సరాలుగా ఈ పరిశ్రమలో కూలిగా పని చేస్తూన్నాడు. కుటుంబ సమస్యలతో మద్యానికి బానిసై శుక్రవారం ఉదయం తన గదిలో 5:30 గంటలకు గదిలోపల గడియ పెట్టుకొని,పై భాగంలో ఇనుప పైపుకు టవల్తో మెడకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు.మృతుడి మేనమామ అయిన లచ్చిన్ మౌర్య తండ్రి బద్దురాం మౌర్య 40 సంలు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చినాడు. లచ్చిన్ మౌర్య ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ %ూ%. దేవేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కోమటిరెడ్డి, వీరేశంలకు ఘన స్వాగతం

నవతెలంగాణ రామన్నపేట

హైదరాబాద్ నుండి భువనగిరి ఎంపీ, స్టార్ కంపైనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న సందర్భంగా వారికి స్వాగతం పలకడానికి రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం చిట్యాల పట్టణం కు ర్యాలీగా వెళ్లి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామకూలీలకు పని కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ముస్త్యాలపల్లి గ్రామ కూలీలకు పనికల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాలనర్సింహ కోరారు. శుక్రవారం మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్త్యాలపల్లి గ్రామంలో రైతులు పక్క రాష్ట్రమైన ఆంధ్ర నుండి కూలీలను తీసుకొచ్చి ఊర్లోనే ఉంచి గ్రామంలో ఉన్న కూలీలకు పత్తి పంటను ఏరడానికి పని చెప్పక పోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికైనా రైతులు గ్రామ వ్యవసాయ కూలీలను వారి కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకొని గ్రామ కూలీలకు పని కల్పించాలని లేనియెడల ఆందోళన చేయడానికి అయినా గ్రామ కూలీలు సిద్ధపడాలని నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనరసయ్య, పసునాది రామచందర్, పసునాది నాగరాజు, ఎల్లయ్య కుమారు, పసనాది సత్తమ్మ, పి లక్ష్మి, పి లలిత, బుచ్చమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

స్వీపర్లకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి

సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆర్డిఓ ,ఎమ్మార్వో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో గత 35 నుండి 40 సంవత్సరాలుగా స్వీపర్లగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని , ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి. రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆలేరు పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం లో, తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పెరిగిన ధరలతో కుటుంబం గడవడం చాలా ఇబ్బందిగా మారుతుందని ,మూడు నెలలకు ఒకసారి చొప్పున 5200 ఇస్తున్నారని వివరించారు. మూడు నెలలకు కేవలం 13 వేల 700 రూపాయలు అందజేశారని చెప్పారు. రికార్డులలో పేరు నమోదు చేసి నేలనేలా, కనీస వేతనం ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా



కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తేజ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బి ఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల క్రీడా సామగ్రి పంపిణీ చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ ఉడుత మహేందర్ యాదవ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ భువనగిరి మండలం లోని అన్ని గ్రామాల పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ చేసి, మా బిఎన్ తిమ్మాపూర్ బస్వపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్నదని క్రీడా సామగ్రి పంపిణీ చేయకపోవడం ఎంత వరకు సమంజసం అని ఎంపిడిఓ అధికారులకు తెలిపారు. 2022- 2023 పదవ తరగతి విద్యార్థులు మండలంలోని ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానంలో నిలిచిందని, మా పాఠశాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేయకపోవడం కరెక్టు కాదని అన్నారు .మా గ్రామం ఎప్పుడు ముంపునకు గురవుతుందో ఎవరికి తెలియదు అప్పటివరకు విద్యార్థులను క్రీడలకు దూరం చేసి వారి మానసిక ఉల్లాసాన్ని కించపరచడమే అన్నారు. ఎంపీడీఓ స్పందించి మా గ్రామ విద్యార్థుల కు కూడా క్రీడా సామగ్రి పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ 8వ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్ పాల్గొన్నారు.

మూడోసారి గొంగిడి సునీత గెలుపు ఖాయం

నవతెలంగాణ-రాజపేట

రానున్న ఎన్నికల్లో ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ముచ్చటగా మూడోసారి గెలుపు ఖాయమని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరల నాగరాజు శుక్రవారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి విజయపతంలో నడిపిస్తున్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ఈసారి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. భారతదేశంలో ఎక్కడని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కింది అని తెలిపారు. ప్రతిపక్షాలకు టిఆర్ఎస్ పార్టీని చూస్తే వణుకు పుడుతుందని తెలిపారు. బిజెపి కులమతల పేరుతో దేశాన్ని సర్వనాశనం చేస్తుంది అని తెలిపారు. రైతు బీమా రైతుబంధు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 24 గంటల ఉచిత కరెంటు, కెసిఆర్ కిట్టు, 33 జిల్లాలకు మెడికల్ కాలేజీలు, వంటి సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సహకార సంఘం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది లాభాల బాటలో నడుస్తుందని తెలిపారు. ఆలేరులో ప్రత్యేకంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసిన ఘనత గొంగిడికే దక్కుతుందని తెలిపారు. రాజాపేట లో మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు. రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో చెరువు, కుంట లను మిషన్ కాకతీయ ద్వారా పూడికలు తీసి నింపిన ఘనత సునీతదే అని తెలిపారు. రాజాపేట మండలం పచ్చని పేరుతో కలకలాడుతుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు షర్టు తిరుమలేష్, పల్లె నర్సింలు, కాలే నర్సింలు ,రావుల బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమం ఉధృతం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు రెవిన్యూ డివిజన్ కొరకు ,రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతంగా కొనసాగుతోంది.అక్టోబర్ 3 న, ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ,జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా,ప్రతినిధి బృందం చే మెమొరాండం కార్యక్రమం నిర్వహించారు. ఆలేరు మండలంలోని మందనపల్లి ,శాయి గూడెం, టంగుటూరు, శారాజీపేట, ఇక్కుర్తి, ఇక్కుర్తి, దిలావర్ పూర్, కొలనుపాక ,పటేల్ గూడెం, శ్రీనివాస్ పురం,గుండ్ల గూడెం,ఆలేరు టౌన్ ద్విచక్ర వాహనాలు కార్లలో, వాహనాలలో , గ్రామాల నుండి వచ్చే వాహనాలు ఆలేరు ఎం పీ డీ ఓ కార్యాలయం అవరణ లో నుండి అక్టోబర్ 3 న, కలెక్టరేట్ ధర్నా ప్రోగ్రాం నిర్వహించారు. అక్టోబర్ 5 న,ఆలేరు బంద్ కి పిలుపునివ్వగా, బంద్ ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింపు చేసే విజయవంతమైంది. ఒక రోజు(అక్టోబర్ 4)ముందే ఆలేరు లో తిరుగుతూ,ప్రతి షాప్ కు,వ్యక్తులకు, సంస్థలకు ఇతర అన్ని వర్గాల ప్రజల కు బంద్ ఉంటుందని,సహకరించాలని వ్యాపార సంస్థలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బంద్ రోజు ఉదయం సాయంత్రం వరకు సంపూర్ణమవడంతో ప్రజలు పెద్ద ఎత్తున రెవిన్యూ డివిజన్ సాధన కొరకు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది.

అనాథలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం ఎనగండితండ గ్రామపంచాయతీ దుబ్బగుండ్లతండలో ఇటీవల అనారోగ్య కారణంగా పానుగోతు హన్మ భూలి భార్యభర్తలు చనిపోయారు.వారికి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారిపోయారు.ముగ్గురు పిల్లలకు సాధక బాధలు వాళ్ళ తాత అన్నీ ఆయనే చూస్తున్నాడు.తాతకు పనులు చేతకాక హార్దిక భారంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న అనాధ పిల్లలకు పక్క గ్రామమైన అల్లాపురానికి చెందిన సామాజికవేత్త,యువ నాయకుడు అర్ధ వెంకటరెడ్డి పిల్లల యొక్క స్థితిని తెలుసుకొని రూ.10 వేల ఆర్థిక సాయం శుక్రవారం ఇంటికెళ్లి అందజేశారు.అమ్మాయి పెద్దయ్యాక పెళ్లి ఖర్చులు కూడా నేనే భరిస్తానని భరోసానిచ్చి ఆదుకుంటానని పిల్లలకు హామీ ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లచ్చు నాయక్,బీజేవైఎం మండల అధ్యక్షులు కరంటోతు మహేష్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి,లచ్చు,బోమ్మని సాయి,గణేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య, ఎంపీటీసీ గాదే పారిజాత ముకుందము బతుకమ్మ చీరెలను, క్రీడాకారులకు వివిధ రకాల అట వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డోగోపర్తి పద్మ సుభాష్, పంచాయతీ కార్యదర్శ మౌనిక, వార్డ్ సభ్యులు రచ్చ రమేష్, డోగిపర్తి భాస్కర్, డీలర్స్ గాదె కృష్ణ, ఉడుతల శ్రీనివాస్, వి బి కే లు సత్యాలక్ష్మి, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.